Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 243 | హైదరాబాద్ | శుక్రవారం 17 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# చీకట్లలో తెలంగాణ.. కమీషన్లలో కాంగ్రెస్: హరీశ్

- రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం
- బొగ్గు, నీటి నిర్వహణలో నిర్లక్ష్యంతో అప్రకటిత కరెంట్ కోతలు
- రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోతే బీఆర్ఎస్ ఉద్యమం



హైదరాబాద్: బొగ్గు, నీటి నిర్వహణలో దూరదృష్టి లేని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు పెరిగాయని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో రైతులు సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నాలు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం 23 వేల మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యం, థర్మల్ సామర్థ్యం 7,180 మెగావాట్లు ఉన్నప్పటికీ కేవలం 3,190 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే జరిగిందన్నారు. థర్మల్ విద్యుత్ సామర్థ్యంలో కేవలం 44 శాతం సామర్థ్యాన్నే వినియోగిస్తున్నారని చెప్పారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కొత్తగూడెం, కాకతీయ, భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కేంద్రాల్లో 6--7 రోజులకు మించి బొగ్గు నిల్వలు లేవని, యాదాద్రి ప్లాంట్‌లో రెండు యూనిట్లు, భద్రాద్రి ప్లాంట్‌లో నిర్వహణ లోపాలతో ఉత్పత్తి నిలిచిపోయిందన్నారు. రాష్ట్రంలోని రిజర్వాయర్ల మొత్తం నిల్వ సామర్థ్యం 1,059 టీఎంసీలు కాగా ప్రస్తుతం కేవలం 351 టీఎంసీలే నీరు ఉందని, హైడల్ విద్యుత్‌కు నీళ్లు, థర్మల్ విద్యుత్‌కు బొగ్గు లేదన్నారు. సింగరేణి వెబ్‌సైట్‌ను మూసివేసి బొగ్గు ఉత్పత్తి, సరఫరా వివరాలను దాచిపెడుతోందన్నారు. బొగ్గు, ఇసుక, విద్యుత్, భూముల్లో కుంభకోణాలకు పాల్పడుతూ కాంగ్రెస్ పాలన స్కామ్‌ల మయంగా మారిందని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలబెట్టామన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మళ్లీ చీకట్లలోకి నెడుతోందని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఎరువుల సరఫరా, పంట బోనస్, విద్యుత్ సరఫరా అన్నింటిలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇది

- మిగతా 2వ పేజీలో



## 'యూత్ డిక్లరేషన్' ఓ వంచన

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వరుస సభలు

18న సరూర్‌నగర్‌లో భారీ యువజన సదస్సు

ప్రభుత్వం విశ్వాసాన్ని కోల్పోయింది: కేటీఆర్

హైదరాబాద్, జూలై 16: 'యూత్ డిక్లరేషన్' పేరుతో అలవిగాని హామీలిచ్చి నిరుద్యోగులను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. రాష్ట ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయిందని,

- మిగతా 2వ పేజీలో



గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత వరుస విజయాలతో మంచి ఊపు మీదున్న అధికార కాంగ్రెస్ పార్టీ దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు బీఆర్ఎస్ వేస్తున్న ఎత్తులు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. పార్టీ కేడర్‌లో ధైర్యాన్ని నింపుతూ పోరాటాల్లో ఎక్కడా వెనుకడుగు వేయడం లేదు. ముఖ్యంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు వేస్తున్న అడుగులు అధికార పార్టీని ఇరకాటంలో పెడుతున్నాయి.



# ఇద్దరు ఇద్దరే!

- కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెడుతున్న కృష్ణార్జునులు
- అధికార పార్టీ దూకుడుకు అడ్డుకట్ట
- అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న కేటీఆర్, హరీశ్
- వ్యూహాత్మక రాజకీయాలు చేస్తున్న అగ్రనేతలు
- ఓటు బ్యాంకు చేజారకుండా నూతన ఉత్తేజం
- సవాళ్లను అనుకూలంగా మార్చుకుంటున్న గులాబీ నేతలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయిలోకి రాకపోయినప్పటికీ, వీరద్దరు వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నారు.

**రేవంత్‌కు ధీటుగా..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార పార్టీలో బలమైన లీడర్‌గా ఉన్నారు. ఆయన వ్యూహాలు కూడా ఏ మాత్రం తీసివేయ దగ్గవి కాదు. రాష్ట్ర రాజకీయాల్లో విపక్షాలను.. ముఖ్యంగా పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఆయన తన రాజకీయ వ్యూహాలతోనే కేవలం 20 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి సీఎం సీటు వరకు ఎదిగారు. అలాంటి లీడర్‌ను ఎదుర్కొనేం దుకు బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ బలంగానే ఎదుర్కొం టున్నారు. వారిద్దరు వ్యూహాత్మక రాజకీయాలు చేస్తూ రేవంత్‌రెడ్డిని ఇరకాటంలో పెడుతున్నారు. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల్లో అధికార పార్టీ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ మైలేజీ వచ్చింది.

**కాళేశ్వరం చుట్టూ..**

తెలంగాణ వరప్రదాయిని అని బీఆర్ఎస్ చెప్పుకున్న మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్టుల చుట్టూ జరుగుతున్న వివాదాలు, విచారణలపై కేటీఆర్, హరీష్ రావులు చేస్తున్న ఎదురుదాడి పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఆయా ప్రాజెక్టుల వైఫల్యాలపై సాంకేతికంగా ఏది మంచో ఏది చెడో అనే చర్చ పక్కన పెడితే.. తాము చేసిన అభివృద్ధిని సమర్థించుకుంటూ, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంలో వారు ఒక బలమైన నమ్మకంతో ముందుకెళుతున్నారు. తమకు శ్రీరామరక్ష అయిన తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ రగిల్చేందుకు, గతంలో

- మిగతా 2వ పేజీలో



## యుద్ధం ఉధృతం

ఇరాన్‌లో అమెరికా భీకర దాడులు

హోర్ముజ్ జలసంధిలో టెహ్రాన్ నౌకపై దాడి

టెహ్రాన్ ఆస్పత్రి సమీపంలో అమెరికా దాడి

ప్రతీకారంగా జోర్డాన్, కువైట్‌పై టెహ్రాన్ క్షిపణులు, డ్రోన్ల ప్రయోగం

అమెరికా సైనికుల్ని కిడ్నాప్ చేయండి: ఇరాన్ మాజీ మంత్రి

ట్రంప్‌ను అంతం చేస్తాం టెహ్రాన్‌లో హోర్డింగ్

దుబాయ్, జూలై 16: పశ్చిమాసియాలో యుద్ధం ఉధృతం అవుతోంది. గురువారం తెల్లవారుజామున అమెరికా ఇరాన్‌పై భీక దాడులు చేసింది. టెహ్రాన్ వ్యూహాత్మక స్థావరాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపించింది. హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ నౌకపై దాడి చేసింది. టెహ్రాన్ ఉత్తరాన ఉన్న లక్ష్యాలపై కూడా అమెరికా సైన్యం వైమానికి క్షిపణులను

- మిగతా 2వ పేజీలో



## భారత రైల్వే చరిత్రలో గ్రీన్ సంచలనం

హరియాణాలో ప్రారంభించనున్న ప్రధాని మోదీ

జింద్-సోనీపట్ మార్గంలో పరుగులుపెట్టనున్న హరిత రైలు

న్యూఢిల్లీ: భారతీయ రైల్వే చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం లిఖితం కాబోతోంది. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, కాలుష్య రహిత ప్రయాణమే లక్ష్యంగా రూపొందించిన దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ రైలు శుక్రవారం పట్టాలెక్కనుంది. హరియాణా వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ స్వదేశీ అద్భుతాన్ని పచ్చ

- మిగతా 2వ పేజీలో




## విద్యార్థులపై ట్రంప్ కత్తి!

స్టూడెంట్ వీసాలకు నాలుగేళ్లే పరిమితి

డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్‌కు ముగింపు

కొత్త రూల్ అమలైతే అమెరికాలోని 3.31 లక్షల మంది భారత విద్యార్థులపై ప్రభావం

వాషింగ్టన్, జూలై16: అమెరికాలో చదువుతున్న విద్యార్థులపై ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కత్తి వేలాడుతోంది. కొత్త వీసా నిబంధన కింద విదేశీ విద్యార్థుల వీసాల (ఎఫ్1) కాలపరిమితిని అమె రికా నాలుగేళ్లకు పరిమితం చేయనుంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు, విదేశీ మీడియా కోసం స్టేటస్ వ్యవధి స్థానంలో స్థిర వీసా గడువులను ప్రవేశపెట్టే నిబంధనను అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ఖరారు చేసింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్ ముగింపు పలికింది. దీంతో దాదాపు 3.3 లక్షలకు పైగా భారతీయ విద్యార్థులపై తీవ్ర పభావం పడనుంది. అలాగే అమెరికాలో చదువుతున్న దాదాపు 12 లక్షల మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థుల భవిష్యత్‌పై తీవ్ర అనిశ్చితి నెలకొంది. ఈ మార్పు వల్ల, అమెరికాలో దీర్ఘకాలిక కోర్సులు చేస్తున్న

- మిగతా 2వ పేజీలో



## ఖమ్మానికి సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టులతో గోదావరి జలాలు అందిస్తాం

ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటిశ్రీనివాసరెడ్డి

- 2లో



## లక్ష మంది సామర్థ్యంతో 'ఫ్యూచర్'లో స్టేడియం

టీజీ20కి ఐపీఎల్ స్థాయి గుర్తింపు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ ఈ ఛాంపియన్స్‌కు అభినందన

యువ క్రికెటర్లు సచిన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచన

- 2లో

# ఇద్దరు ఇద్దరే..!

(మొదటి పేజీ తరువాయి)

తాము చేసిన తప్పుల నుండి ఎదురవుతున్న రాజకీయ సవాళ్లను సైతం అనుకూల అవకాశాలుగా మార్చుకునేందుకు గులాబీ నేతలు ఏ మాత్రం సంకోచించడం లేదు. నిజానికి కాళేశ్వరం విషయంలో ఏ మాత్రం ఆత్మవిశ్వాసం తగ్గినట్లుగా మాట్లాడినా.. తమ తప్పు ఉందని నసిగినా రేవంత్ వేసే బాంబులకు బీఆర్ఎస్ భూస్థాపితం అయిపోతుంది. అందుకే అలాంటి చాన్సే రానివ్వడం లేదు. కేటీఆర్, హరీష్ చేస్తున్న వాదనలకు వారి ప్రత్యర్థిగా భావించే బీజేపీలోని కొందరు సైతం మద్దతు పలకాల్సిన పరిస్థితి వచ్చిందంటే వారిద్దరి వ్యూహాలు ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

**ఓటు బ్యాంకు చేజారకుండా..**

గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రతికూల ఫలితాలను చవి చూసింది. పార్టీ అధినేత కేసీఆర్ అనారోగ్య పరిస్థితుల నేపథ్యంలో బయటి రాకపోవడంతో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ బీఆర్ఎస్ కేడర్‌పై కన్నేశాయి. అధికార కాంగ్రెస్ ఏకంగా కొందరు ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకోవడంలో సక్సెస్ అయ్యింది. కేడర్ కూడా పక్క చూపులు చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ఓటు బ్యాంకు ఇతర పార్టీల వైపు మళ్లకుండా కృష్ణార్జునుల్లా కేటీఆర్, హరీశ్‌రావు వారిలో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నారు. ఈ క్రమంలో, తమ సంప్రదాయ , బేస్ ఓటు బ్యాంకు చేజారిపోకుండా కాపాడుకోవడమే లక్ష్యంగా కేటీఆర్, హరీష్ రావు ద్వయం సుడిగాలి పర్యటనలు, ప్రెస్ మీట్లతో హోరెత్తిస్తున్నారు. ఈ పోరాటం భవిష్యత్తులో ఓట్ల రూపంలో ఎంతవరకు ఫలితాన్ని ఇస్తుందనేది పక్కన పెడితే.. తెలంగాణ రాజకీయ క్షేత్రంలో తాము ఇంకా బలమైన రేసులోనే ఉన్నామని, ఉనికిని కోల్పోలేదని నిరూపించుకోవడంలో మాత్రం బీఆర్ఎస్ లీడర్‌షిప్ సక్సెస్ అయిందని అనుకోవచ్చు.

## చీకట్లలో తెలంగాణ.. కమీషన్లలో కాంగ్రెస్: హరీశ్

(మొదటి పేజీ తరువాయి)

'కోతలు.. వాతల సర్కారు'గా ఆయన అభివర్ణించారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ కింద 3 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వెనుక కమీషన్ల కక్కుర్తే కారణమన్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని పెంచి, ప్లాంట్లకు తగిన బొగ్గు సరఫరా చేసి, రైతులకు 24 గంటల విద్యుత్ అందించకుంటే రైతాంగం తరఫున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, తలసాని, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఉద్యోగ సంఘాల నేత దేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

## భారత రైల్వే చరిత్రలో గ్రీన్ సంచలనం

(మొదటి పేజీ తరువాయి)

జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఒకప్పుడు బొగ్గు ఇంజన్లతో పరుగులు తీసిన భారత రైల్వే.. ఆ తర్వాత డీజిల్, విద్యుత్ శకాలను దాటుకుని, ఇప్పుడు అత్యంత స్వచ్ఛమైన ఇంధనం 'హైడ్రోజన్'వైపు అడుగులు వేసింది. బ్రాడ్‌గేజ్ మార్గాల్లో ఇప్పటికే 99 శాతానికి పైగా విద్యుద్దీకరణ పూర్తి చేసుకున్న రైల్వే ఇప్పుడు ఈ సరికొత్త హైడ్రోజన్ రైలుతో సరికొత్త రికార్డు సృష్టించబోతోంది.

**ప్రమాదాలకు తావులేదు.. భద్రత అమోఘం!**

హైడ్రోజన్ అత్యంత వేగంగా మండే స్వభావం గల వాయువు కాబట్టి ప్రయాణికులలో భయాలు సహజం. అందుకే రైల్వే శాఖ భద్రత విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటించింది. గ్యాస్ లీకేజీలు, వేడి, మంటలు, పొగను క్షణాల్లో గుర్తించే అత్యాధునిక సెన్సార్లను అమర్చారు. ఏ చిన్న తేడా వచ్చినా గ్యాస్ సరఫరా ఆటోమేటిక్‌గా నిలిచిపోతుంది. పొరపాటున హైడ్రోజన్ లీకైనా, అది ఒకచోట చేరకుండా గాల్లో కలిసిపోయేలా నిరంతర వెంటిలేషన్ వ్యవస్థ ఉంది.

**జింద్ వద్ద అతిపెద్ద హైడ్రోజన్ ప్లాంట్!**

హరియాణాలోని జింద్ వద్ద దేశంలోనే అతిపెద్ద హైడ్రోజన్ రీఫ్యూయలింగ్ కేంద్రాన్ని రైల్వే శాఖ ఏర్పాటు చేసింది. ఇక్కడ నీటి నుంచి విద్యుది?వశ్లేషణ (ఎలక్ట్రోలిసిస్) ద్వారా స్వచ్ఛమైన హైడ్రోజన్ వాయువును తయారు చేస్తారు. దీనిని 500 బార్ ప్రెజర్ వద్ద నిల్వ చేసి, రైళ్లకు 350 బార్ ప్రెజర్ వద్ద నింపుతారు. ఇక్కడ ఏకకాలంలో రెండు పవర్ కార్లలో గ్యాస్ నింపే సదుపాయం ఉంది. ఈ రైలును 'మేక్ ఇన్ ఇండియా'కింద భారత్‌లోనే రూపొందించారు.

**రైలు ప్రత్యేకతలు..**

ప్రపంచవ్యాప్తంగా నడిచే హైడ్రోజన్ రైళ్లు కేవలం 2 లేదా 3 కోచ్‌లతో మాత్రమే నడుస్తుండగా, భారత్‌లో ఏకంగా 10 కోచ్‌ల భారీ రైలును సిద్ధం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద హైడ్రోజన్ రైలుగా ఇది రికార్డ్‌నెలకొల్పే ఆస్కారముంది. ఈ రైలులో ఒకేసారి గరిష్టంగా 2,600 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. హరియాణాలోని నార్తర్న్ రైల్వే పరిధిలోని జింద్ నుంచి సోనిపట్ వరకు 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలును నడపునున్నారు. జింద్ జంక్షన్, గోహనా జంక్షన్, సోనిపట్ సహా మధ్యలోని దాదాపు 12 స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. గంటకు గరిష్టంగా 110 కి.మీ వేగంతో ప్రయాణించేలా దీనిని డిజైన్ చేశారు. ప్రస్తుతం ఈ మార్గంలో 75 కి.మీ వేగంతో నడపనున్నారు. రైలుకు ఇరువైపులా రెండు హైడ్రోజన్ డ్రైవింగ్ పవర్ కార్లు (డీపీసీ)లు ఉంటాయి. ఇవి చెరో 1,200 కిలోవాట్ల (1600 హెచ్‌పీ) శక్తిని ఉత్పత్తి చేస్తాయి. ఇందులో బ్యాకప్ కోసం లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్‌పీ) బ్యాటరీలను జతచేశారు.

**నిప్పులు చిమ్మని హరిత రథం**

బొగ్గుతో నడిచే రైళ్లు మొదలు విద్యుత్‌తో నడిచే రైళ్లదాకా కొనసాగిన భారత రైల్వే ప్రస్థానంలో సరికొత్త హరిత అతిథి నేడు వచ్చిచేరుతోంది. వాతావరణంలోని కర్బన ఉద్గారాలను అస్సలు వెదజల్లని వాతావరణహిత హరిత రైలు రాకతో భారత రైల్వే ముఖచిత్రం మారబోతోందని రైల్వే రంగ నిపుణులు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో హైడ్రోజన్ రైలు పనితీరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# యుద్ధం ఉధృతం

(మొదటి పేజీ తరువాయి)

వేసింది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి ఉత్పత్తి కేంద్రంపై, అంతరిక్ష కేంద్రంగా ఉన్న సెమ్నాన్ ప్రావిన్స్‌పై పెంటగాన్ గురిపెట్టింది. అహ్వాజ్‌లోని ఇరాన్ ఆస్పత్రి సమీపంలో అమెరికా క్షిపణి దాడి చేసింది. ప్రతీకారంగా గురువారం తెల్లవారుజామున ఇరాన్ అమెరికా మిత్రదేశాలను లక్ష్యంగా చేసుకుంది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్‌పై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఎనిమిది క్షిపణులను జోర్డాన్ అడ్డుకుంది. మరోపక్క అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను అమలు చేస్తే.. తమ సాయుధ దళాల ఉక్కు పిడిగుద్దులతో ఆ దేశ మౌలిక సదుపాయాలను నుజ్జునుజ్జు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఇంకోపక్క ట్రంప్‌ను అంతం చేస్తామని ఇరాన్‌లో ఓ భారీ హోర్డింగ్‌పై ప్రదర్శించారు. 100 మంది అమెరికా సైనికుల్ని కిడ్నాప్ చేయాలని ఇరాన్ మాజీ మంత్రి మనుచెహర్ మొత్తకి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌పై యుద్ధం ప్రారంభించాయి. హోర్ముజ్ జలసంధిపై నౌకాయాన దిగ్బంధనాన్ని మూడు రోజుల క్రితమే అమెరికా తిరిగి విధించింది. దీంతో అమెరికా, ఇరాన్ రెండు దేశాలూ దాడులు మళ్లీ ప్రారంభించాయి. గురువారం తెల్లవారుజామున టెహ్రాన్ పరిసర ప్రాంతాల్లో అమెరికా దాడులు చేసినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. చాబహార్, బందర్ అబ్బాస్, ఖేష్మ్ ద్వీపం, సిరిక్, కొనరాక్, రాస్క్, ఖొండాబ్, ఖొర్రమాబాద్, సెమ్నాన్ ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు పేర్కొంది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి ఉత్పత్తి, అంతరిక్ష కార్యక్రమానికి నిలయమైన సెమ్నాన్ ప్రావిన్స్‌ను లక్ష్యంగా చేసుకుని అమెరికా దాడులు చేసిందని తెలిపింది.

# 'యూత్ డిక్లరేషన్' ఓ వంచన

(మొదటి పేజీ తరువాయి)

పదవీకాలం సగం పూర్తికాకముందే తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుందని కేటీ ఆర్ పేర్కొన్నారు. ఎన్నికల హామీల అమలు వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వరుసగా సభలు నిర్వహిస్తుందన్నారు. వరంగల్ సభ అనంతరం, ఈనెల 18న సరూర్‌నగర్ స్టేడియంలో యువత, విద్యార్థులతో 'యువ సంగ్రామ' సదస్సు నిర్వహించి కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ వైఫల్యాలను ప్రజల ముందుంచనున్నట్లు కేటీ ఆర్ ప్రకటించారు. గురువారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నివాసంలో పార్టీ నేతలతో పాటు హైదరాబాద్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ యువజన సభ ఏర్పాట్లు, నిర్వహణపై చర్చించారు. యువజన సభకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించే అవకాశం ఉందని, సమర్థంగా ఎదుర్కొనేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిన మోసకారి ప్రభుత్వంగా కాంగ్రెస్ మారిందని, అందుకే సమాజంలోని ప్రతి వర్గం ఆ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని విమర్శించారు. ఆడబిడ్డల నుంచి అన్నదాతల వరకు, విద్యార్థుల నుంచి నిరుద్యోగ యువత వరకు ఏ ఒక్కరికీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, అవినీతి, స్కాంలు, అక్రమాలు, అరాచకాలనే పాలనగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు, అనుసరిస్తున్న విధానాలు, పాలన ప్రజాకంటకంగా మారాయన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి చేయించుకున్న సర్వేలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత వ్యక్తమైందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ కాలం ముగిసిపోతుందనే విషయం స్పష్టమవుతున్న నేపథ్యంలోనే ముఖ్యమంత్రి అడ్డగోలుగా మాట్లాడుతూ తన అక్కసును వెళ్లగక్కుతున్నారని పేర్కొన్నారు. రైతులు సాగునీటి కోసం అడుగుతుంటే, వారికి భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి 'రక్తం పారిస్తా' అన్నట్లుగా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో, కరువు అంచున ఉండగా.. ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించాయని పేర్కొన్నా రు. చివరకు రైతులు కూడా 'మా రక్తాన్ని తీసుకోండి.. కానీ మా పొలాలకు నీళ్లు ఇవ్వండి' అని డిమాండ్ చేసే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభు త్వం తీసుకొచ్చిందని విమర్శించారు.

## ఖమ్మానికి సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టులతో

# గోదావరి జలాలు అందిస్తాం

**ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి**

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు
భద్రాది కొత్తగూడెం) జులై 16

భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా అశ్వాపురం మండలం సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం నీటిపారుదల శాఖ అధికారులు మ్యాప్‌లు, సాంకేతిక నమూనాల ద్వారా బ్యారేజ్, పంప్‌హౌస్‌లు, కాలువలు, విద్యుత్ అనుసంధానం, పంపింగ్ వ్యవస్థ, ఆయకట్టు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనులు, అవసరమైన నిధులు తదితర అంశాలను మంత్రులకు వివరించారు.

గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని సాధ్యమైనంత మేర పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో గ్రావిటీ ద్వారా, అవసరమైన చోట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని తరలించేలా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు రూ.1,640 కోట్లతో రెండు లక్షల ఎకరాలకు, ఇందిరా సాగర్ ప్రాజెక్టు రూ.1,680 కోట్లతో మరో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలక్ష్యంతోప్రారంభించబడినట్లు తెలిపారు. మొత్తం సుమారు రూ.3,500 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళిక రూపొందించబడిందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు ఈ రెండు ప్రాజెక్టులపై సుమారు రూ.2,000 కోట్ల వరకు వ్యయం జరిగిందని, మిగిలిన పనులకు సుమారు రూ.1,505 కోట్లు అవసరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. అనంతర కాలంలో ప్రాజెక్టు పునఃరూపకల్పనతో అంచనా వ్యయం సుమారు రూ.24 వేల కోట్లకు పెరిగిందని, ఇప్పటికే రూ.7,5008,000 కోట్ల వరకు వ్యయం జరిగినట్లు వివరించారు. ప్రస్తుతం భారీ ప్రజాధనం ఇప్పటికే వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీతమ్మసాగర్, సీతారామ, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థలను సమన్వయం చేసి గోదావరి జలాలను గరిష్టంగా వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నెలా పనుల పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన నిధులు విడుదల చేసి ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు .

**సీతారామ ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టు అని అన్నారు . ఇప్పటికే ప్రాజెక్టుపై గణనీయమైన ప్రజాధనం వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందన్నారు.రాష్ట్రంలో ఇరిగేషన్ రంగంపై గతంలో సుమారు రూ.1.81 లక్షల కోట్లకు పైగా వ్యయం జరిగినప్పటికీ అనేక ప్రాజెక్టులు ఇంకా వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై సుమారు రూ.27,500 కోట్లు వ్యయం జరిగినట్లు తెలిపారు . ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలకు సంబంధించి జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (చీఙూూ), కేంద్ర జల సంఘం (జఔఐ) సూచనల మేరకు సాంకేతిక పరీక్షలు, భూగర్భ పరిశీలనలు, నిర్మాణ భద్రతా అధ్యయనాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నిపుణుల నివేదికల ఆధారంగా అవసరమైన పునరుద్ధరణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు . ప్రజల భద్రత, నిర్మాణ నాణ్యత, నీటి నిల్వ సామర్థ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని నిర్ణయాలు శాస్త్రీయ ప్రమాణాల ఆధారంగానే తీసుకుంటున్నామని వివరించారు.సీతారామ ప్రాజెక్టులోని పంప్‌హౌస్‌లు, బ్యారేజ్, కాలువలు, విద్యుత్ అనుసంధానం, పంపింగ్ వ్యవస్థల నిర్మాణాన్ని వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం పండించి రైతుల ఖాతాల్లో రూ.80 వేల కోట్లకు పైగా రైతులకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు . ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందంజలో నిలిచిందన్నారు. సీతమ్మసాగర్‌సీతారామ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ పై ఉన్న న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకొని త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి జిల్లా లో గోదావరి జలాలను వినియోగించే విధంగా అదేవిధంగా ఇల్లందు నియోజకవర్గంలో కూడా నీరు అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

**ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందిస్తాం: మంత్రి పొంగులేటి**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుకు అవసరమైన ఎలక్ట్రికల్, మెకానికల్ తదితర పనుల కోసం సుమారు రూ.1,000 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు .గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలిసిపోకుండా పంపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి నీటి వినియోగాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతం చేస్తున్నామని, అవసరమైన చోట అదనపు నిధులు కూడా విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని అన్నారు .జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రాజెక్టు పనుల ప్రస్తుత పురోగతి, భూసేకరణ, పునరావాసం, విద్యుత్ అనుసంధానం, అనుబంధ మౌలిక సదుపాయాల కల్పన, శాఖల మధ్య సమన్వయంపై మంత్రులకు వివరించారు. ప్రాజెక్టు పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు, భూ సంబంధిత అంశాలను వేగవంతంగా పరిష్కరిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, శాఖల సమన్వయంతో పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు వివరించారు.

# టీజీ20కి ఐపీఎల్ స్థాయి గుర్తింపు

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్ ఈ ఛాంపియన్స్‌కు అభినందన**

**యువ క్రికెటర్లు సచిన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచన**

హైదరాబాద్: గ్రామీణ ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకురావడానికి టీజీ20 లీగ్ మంచి వేదిక అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణలో తొలిసారిగా టీజీ20 లీగ్ జరిగింది. ఈనాడు సంస్థ ప్రోత్సహించడమంటే ఆటగాళ్లకు వెయ్యేనుగుల బలం వచ్చినట్లే. అలాంటి సంస్థ అండగా నిలవడంతో ఈ లీగ్‌కు దాదాపుగా ఐపీఎల్ స్థాయి గుర్తింపు లభించింది' అని ప్రస్తుతించారు. రాష్ట్రంలోని యువ ఆటగాళ్లను ప్రోత్సహించడానికి ఫ్యూచర్ సిటీలో లక్ష మంది సామర్థ్యంతో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు బీసీసీఐ, హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ)తో చర్చిస్తున్నట్లు చెప్పారు. టీజీ20 మొదటి సీజన్‌లో విజేతగా నిలిచిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్‌ను సీఎం రేవంత్ అభినందించారు. గురువారం ఎంసీహెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆటగాళ్లు, సహాయక సిబ్బంది, జట్టు మేనేజ్‌మెంట్‌ను ఆయన సత్కరించారు. రామోజీ గ్రూపు సంస్థల సీఎండీ సీహెచ్ కిరణ్, జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, ద్రోణాచార్య అవార్డీ నాగపురి రమేశ్, ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ సాంబశివరావు, ఉషాకిరణ్ మూవీస్ డైరెక్టర్ బాపినీడు, ఈటీవీ భారత్ డైరెక్టర్ బృహతి, దివిజ, కెప్టెన్ అభిరథ్‌రెడ్డి, చీఫ్ కోచ్ అనిరుధ్‌సింగ్‌తో పాటు జట్టు ఆటగాళ్లు, సహాయక సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విజేతగా నిలిచిన హైదరాబాద్ జట్టు ఆటగాళ్లు, సహాయక సిబ్బందికి 'ఈనాడు' ప్రకటించిన రూ.1 కోటి నగదు ప్రోత్సాహకాల్ని సీఎం రేవంత్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డితో రామోజీ గ్రూప్ సంస్థల సీఎండీ సీహెచ్ కిరణ్, ద్రోణాచార్య అవార్డీ నాగపురి రమేశ్, ఉషాకిరణ్ మూవీస్ డైరెక్టర్ బాపినీడు, ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ సాంబశివరావు, జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, దివిజ, ఈటీవీ భారత్ డైరెక్టర్ బృహతి, రమ, జట్టు కెప్టెన్ అభిరథ్‌రెడ్డి, చీఫ్ కోచ్ అనిరుధ్‌సింగ్, ఈ ఛాంపియన్స్ హైదరాబాద్ జట్టు సభ్యులు

**పతకం సాధిస్తే నగదు బహుమతి.. ఉద్యోగం నేరుగా వచ్చేస్తాయ్**

"యువ క్రికెటర్లు సచిన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి. సచిన్, సునీల్ గావస్కర్, ధోని, విరాట్ కోహ్లీ లాంటి ఆటగాళ్లు క్రికెట్ పట్ల చూపించిన గౌరవం, అంకితభావం వల్లే చరిత్రలో నిలిచిపోయారు. 1999 నుంచి 2004 వరకు హైదరాబాద్‌లో జాతీయ క్రీడలు, ఆఫ్రో-ఆసియా క్రీడలు సహా ప్రతిష్ఠాత్మక పోటీలు జరిగాయి. ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో భారత్‌కు నాలుగో స్థానం వచ్చినప్పుడు కూడా హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం ఉండేది. కొంతకాలంగా హైదరాబాద్ క్రీడలకు దూరమైంది. మా ప్రభుత్వం వచ్చాక క్రీడలపై ప్రత్యేకంగా దృష్టిసారించింది. అద్భుతమైన క్రీడా విధానాన్ని తీసుకొచ్చాం. ప్రతిభావంతులు, పతక విజేతలు ఎవరి దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేదు. పతకం సాధిస్తే నగదు బహుమతి, ఉద్యోగం నేరుగా వచ్చేస్తాయి. క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు విద్యార్హతలు లేకపోయినా నిబంధనల్ని సడలించి డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూపు-1, జీవాంజి దీప్తికి గ్రూపు-2 ఉద్యోగాలు అందించాం. ఇషా సింగ్‌కు రూ.3 కోట్ల నగదు బహుమతి ఇచ్చాం. క్రీడల్లో రాణించే వారికి రివార్డులతో పాటు మౌలిక సదుపాయాల కల్పనపైనా ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. స్పోర్ట్స్ యూనివర్సిటీని పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియాన్ని అత్యాధునిక వసతులతో పునరుద్ధరి స్తున్నాం. రెండేళ్లలో ఒలింపిక్ ప్రమాణాలతో అకాడమీని, శిక్షణ కేంద్రాన్ని అన్ని వసతులతో అందుబాటులోకి తెస్తాం.

# విద్యార్థులపై ట్రంప్ కత్తి!

(మొదటి పేజీతరువాయి)




చాలా మంది భారత దేశంతోపాటు అంతర్జాతీయ విద్యార్థులు తమ గడువును పొడిగించుకునే ప్రమాదం రావొచ్చు. అంతేకాకుండా ఆలస్యం జరిగితే చట్టవిరుద్ధంగా దేశంలో ఉండిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంది. ఎందుకంటే, దీర్ఘకాలంగా అమల్లో ఉన్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానాన్ని తొలగించి, దాని స్థానంలో నిర్దిష్ట కాలపరిమితితో కూడిన నివాసాన్ని ప్రవేశపెట్టే నిబంధనను యూఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ఖరారు చేసింది. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం.. గురువారం విడుదల చేసిన కొత్త నిబంధన కింద, ఎఫ్-1 వీసాల(డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్)పై ఉన్న విద్యార్థులు సాధారణంగా నాలుగు సంవత్సరాల వరకు అమెరికాలో ఉండటానికి అనుమతి ఉంటుంది. తమ చదువులను పూర్తి చేయడానికి ఎక్కువ సమయం అవసరమైన వారు, తమకు అనుమతించబడిన గడువు ముగియక ముందే డీహెచ్ఎస్ నుంచి పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధన, జే1 ఎక్స్ఛేంజ్ విజిటర్స్, విదేశీ మీడియా ప్రతినిధులకు జారీ చేసే ఐ వీసాల కోసం నిర్ణీత కాలపరిమితిని కూడా ప్రవేశపెడుతుంది. ఈ చర్య అమలులోకి రాకముందు ఇప్పుడు కాంగ్రెస్ సమీక్షకు లోబడి ఉంటుంది. వీసా వ్యవస్థపై పర్యవేక్షణను బలోపేతం చేయడం, జాతీయ భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరించడమే ఈ మార్పుల లక్ష్యమని ట్రంప్ ప్రభుత్వం పేర్కొంది. తాజా విధానం అమెరికాలో చదువుతున్న దాదాపు 12 లక్షల మంది అంతర్జాతీయ విద్యార్థుల్లో ఆందోళనలను మరింత తీవ్రం చేస్తోంది.

**3.31 లక్షల మంది భారత్ విద్యార్థులపై..**

2023--24 విద్యా సంవత్సరంలో అమెరికాలోని కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో 3,31,000 మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు. వీరు దేశంలోని మొత్తం అంతర్జాతీయ విద్యార్థులలో దాదాపు 30 శాతంగా ఉన్నారు. వీరిలో చాలా మంది నాలుగు సంవత్సరాల కంటే ఎక్కువ సమయం పట్టే కోర్సులను అభ్యసిస్తున్నారు. డీహెచ్ఎస్ ఈ నియమావళిని ఖరారు చేసినప్పటికీ, ఇది తక్షణమే అమలులోకి రాలేదు. అప్పటి వరకు 'హోదా కాలపరిమితి'అమలులో ఉంటుంది.



## సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కోసం భవనాల పరిశీలన

**అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూలై 16:**

రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సీఎంబ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లి కోసం జిల్లాలోని పలు భవనాలను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం వేళలో సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కింద అల్పాహారం, పాలు అందించే కార్యక్రమంలో భాగంగా ఆహార పదార్థాలు సిద్ధం చేసేందుకు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లోని పలు భవనాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ (హెచ్ కే ఎం సీ ఎఫ్) బాధ్యులు గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు మార్కింగ్ కార్యక్రమం

**జుక్కల్, జులై 16, (ప్రజా తీర్పు)**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం పెద్ద ఎక్లార గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడు దానేవార్ హనుమంత్ ఇంటి నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ మహేష్ ఉప సర్పంచ్ సంగ్రామ్ పటేల్ పంచాయతీ కార్యదర్శి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మార్కింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ...పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు..ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా స్థిరమైన నివాసం కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు..త్వరలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మహేష్, ఉపసర్పంచ్ సంగ్రామ్ పటేల్,పంచాయతీ కార్యదర్శి వెంకటరామిరెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించని కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలి

- సూపరిండెంట్ డాక్టర్ రవి కి వినతి పత్రం
- ఎం సిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జులై 16**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి 100 పడకల హాస్పిటల్ లో మెనూ ప్రకారం అందించని భోజనం గోడలకే పరిమితమైన మెనూ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని, వేరే కాంట్రాక్టర్ను మార్చాలి ఈ సందర్భంగా పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గానికి పెద్దదికకైనా ఈ హాస్పిటల్ ఏడు మండలాల నుండి ఎంతో మంది ప్రజలు వస్తూపోతూ ఉంటారనీ, మెనూ ప్రకారం భోజనాలు అందించడం లేదని ఉదయం పూట అల్పాహారం ఇవ్వడం లేదని, ఇడ్లీ, పొంగల్, ఉప్మా,బ్రెడ్ ముక్కలు, కాచిన పాలు , అలాగే, మెనూలో మధ్యాహ్నం భోజనం లో, కోడిగుడ్డు అరటిపండు, పెరుగు ఉన్నా కూడా ఆసుపత్రిలో ఉన్న రోగులకు,అందించకపోవడం అనేది చాలా బాధాకరం, ఇప్పటికైనా వివిధ మండలాల నుండి వస్తున్న రోగులకు, అల్పాహారం, మరియు మధ్యాహ్నం భోజనం లో కోడిగుడ్డు అరటిపండు పెరుగు అందించేలా చూడగలరని అదే విధంగా సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని ఆస్పత్రికి వచ్చే రోగులకు మంచి భోజనం ఏర్పాటు చేసే వేరే కాంట్రాక్టర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## బ్యాంకు కాలనీలో యూజీడీ పనులు ప్రారంభించిన ప్రేమ్‌కుమార్

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి) జులై 16**



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బ్యాంకు కాలనీలో 22 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు కాలనీ అసోసియేషన్ సభ్యులు తులసీదాస్, ఈశ్వర్, వాసుదేవరావు, యాదగిరి మూర్తి, భార్గవి, సూర్య, సురేష్, బాబు ప్రవీణ్ సిద్ధూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం పంపులు వెంటనే ప్రారంభించి చెరువులు నింపాలి

**సాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వానికి బీఆర్ఎస్ డిమాండ్**

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 16:**




ఉత్తర తెలంగాణలో నెలకొన్న సాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంపులను ప్రారంభించి ఎండిపోయిన చెరువులను నింపాలని బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి ప్రాంతంలోని ఎల్లమ్మ చెరువు సహా అనేక చెరువులు పూర్తిగా ఎండిపోవడంతో రైతులు నాట్లు వేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. డీ-83, డీ-86 కాలువల ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడంతో సాగునీటి సమస్య మరింత తీవ్రమైందని తెలిపారు. గత ఏడాది ఇదే సమయంలో జిల్లాలో 2.79 లక్షల ఎకరాల్లో సాగు జరిగిందని, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 12 వేల ఎకరాల్లో మాత్రమే సాగు ప్రారంభమైందని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం రాజకీయ విమర్శలకే పరిమితమైందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించకుండా ప్రకటనలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రెండేళ్లు గడిచినా పనులు ప్రారంభించలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు చేసిన సవాల్‌ను ప్రభుత్వం స్వీకరించాలని, అవసరమైతే నిర్వహణ బాధ్యతలను తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 20 టీఎంసీలు కాగా ప్రస్తుతం కేవలం 7 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉందని తెలిపారు. తాగునీరు, ఎన్టీపీసీ అవసరాలను దృష్టిలో ఉంచుకుంటే సాగునీటికి తీవ్ర కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గోదావరిలో నీటి ప్రవాహం తగ్గుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును నింపి చెరువులకు నీటిని తరలించాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ శాఖ అధికారులు ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచిస్తున్న పరిస్థితి ఏర్పడిందని, ఇది రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సంక్షోభానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మాజీ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్ స్వామి, ఉప సర్పంచ్ మేకల కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పదాల సతీష్ గౌడ్, పోసాని శ్రీనివాస్ యాదవ్, ఉప్పు శివకుమార్, బోయిని మనోజ్, కంచి నాగరాజ్, పాయిలి కిరణ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదినారాయణను కలిసిన జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వడపాటి భారతి

**(జక్కుల ఫాల్గుణ, ప్రజాతీర్పు, భద్రాద్రి కొత్తగూడెం) జూలై 16**



అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు యేసు మణి, కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వడపాటి భారతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడపాటి భారతి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే మహిళలను గుర్తించి వారికి సముచితమైన బాధ్యతలు కల్పించడంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. మహిళలను చిన్నచూపు చూడకుండా వారికి ప్రత్యేక గుర్తింపు కల్పిస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడు తమ నియోజకవర్గానికి ఉండటం సంతోషకరమని పేర్కొన్నారు. తనను కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించి అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. అలాగే నూతనంగా నియమితులైన జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వడపాటి భారతిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యురాలు యేసు మణి పాల్గొన్నారు.

## బతికుండగానే మృతురాలిగా చూపించి భూమి బదిలీ చేశారని ఆరోపణ

**తహసీల్దార్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బాధితురాలి విజ్ఞప్తి**

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 16**




తాను జీవించి ఉండగానే మృతురాలిగా చూపించి తన పేరుపై ఉన్న భూమిని అక్రమంగా వేరే వ్యక్తి పేరుపై వారసత్వ పట్టా చేశారని పాలకుర్తి మండలానికి చెందిన గిరిజన మహిళ ఇస్లావత్ సుజాత ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో ప్రభుత్వం బామ్లా నాయక్ తండాకు చెందిన 66 గిరిజన కుటుంబాలకు సర్వే నంబర్ 111లో ఒక్కో కుటుంబానికి 24 గుంటల చొప్పున భూమిని కేటాయించింది. ఇటీవల రైతు భరోసా నిధులు తన ఖాతాలో జమ కాకపోవడంతో విచారణ చేయగా, తన పేరుపై ఉన్న భూమి మరొకరి పేరుపై వారసత్వ పట్టాగా నమోదైనట్లు తెలిసిందని పేర్కొన్నారు. తాను బతికే ఉండగా నకిలీ మరణ ధృవీకరణ పత్రం సృష్టించి భూమిని ఇతరుల పేరుపైకి మార్చారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో పాలకుర్తి తహసీల్దార్‌కు పూర్తి సమాచారం ఉన్నప్పటికీ అక్రమంగా వారసత్వ పట్టా జారీ చేశారని ఆమె ఆరోపించారు. తన పేరుపై ఉన్న భూమిని తిరిగి తనకే నమోదు చేయాలని, అలాగే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## మహిళలే సమాజానికి దిక్సూచి

**ప్రజాధర్బార్ పుస్తకాన్ని ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య...**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 16.**

రాష్ట్ర, దేశ అభివృద్ధి మహిళల చేతుల్లోనే ఉందని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అన్నారు. హైదరాబాద్ విద్యానగర్ లోని కృష్ణయ్య కార్యాలయంలో గురువారం జగిత్యాల కు చెందిన సామాజిక సేవకురాలు,రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ దాసరి రజిని తదితరులు కలిసి గురువారం కృష్ణయ్య రచించిన "ప్రజాధర్బార్" పుస్తకావిష్కరణలో పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ "మహిళలు ఈ సమాజానికి దిక్సూచిలా ఉండాలన్నారు. మహిళలు ముందుండి సమాజాన్ని చైతన్యపరుస్తూ, నిరంతరం పోరాటం చేస్తేనే రాష్ట్రం, దేశం అత్యంత వేగవంతంగా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం మహిళలు ముందుండి పోరాడాలని కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. మహిళా శక్తి లేనిదే సమాజ ప్రగతి సాధ్యం కాదనీ, బీసీ సంక్షేమం, సామాజిక న్యాయం కోసం మహిళలు నాయకత్వం వహిస్తే దేశం వేగంగా ముందుకు వెళ్తుందని కృష్ణయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రచయిత, దర్శకుడు అశోక్ కుమార్, సంఘ సేవకురాలు వెంకట్ శోభ,గాయకులు వినయ్,నటుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ పూరి జగన్నాథ్ స్వామి రథయాత్ర

**(పగడాలరామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూలై 16**



గార్ల స్థానిక మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రథయాత్ర వీధుల గుండా ప్రా ర ం భ ్ వ ం యే ్ య రథయాత్రకు మహిళా సోదరీమణులు రంగులతో అలంకరించిన ముగ్గులతో స్వాగతం పలికారు పట్టణ పురవీధుల్లో.. శ్రీశ్రీశ్రీ పూరి జగన్నాథ్ రథయాత్రను పురస్కరించుకొని.. కన్నుల పండువగా,,, భక్తి పాటల నృత్యాలతో, కోలాటాలతో హరే రామ హరే కృష్ణ నినాదాలతో చిన్న పెద్ద తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో ప్రతిధ్వనిస్తూ కమనీయంగా రథయాత్ర పర్వం కొనసాగింది. భక్తులు పురవీధుల్లో ఇరువైపులా కన్నులపర్వంగా తిలకించారు. 108 రామదండు వారిచే భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వడం హర్షణీయం

- కవిత నిర్ణయాన్ని స్వాగతించిన బీసీ నాయకులు..
- సలేంద్ర కొమురయ్య నియామకంపై హర్షం

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 16**




తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించిన నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల జాబితాలో 12 మంది బీసీ నాయకులకు అవకాశం కల్పించడం పట్ల పలువురు బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉద్యమకారుడు, బీసీ నాయకుడు సలేంద్ర కొమురయ్యను నియమించడం పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన నాయకత్వానికి దక్కిన గుర్తింపుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకుడు బొంగోని శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గాలకు సముచిత రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ కల్వకుంట్ల కవిత తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలు, ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన బాధ్యతలు అప్పగించడం నాయకత్వ గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఉత్తం శ్రీనివాస్ మాట్లాడుతూ.. సలేంద్ర కొమురయ్య నియామకం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి దక్కిన గౌరవమని అన్నారు. బీసీలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా కవిత తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. కలవుల తిరుపతి మాట్లాడుతూ.. 2001 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ నాయకుడు సలేంద్ర కొమురయ్యకు పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడం పట్ల బీసీ బిడ్డలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో బీసీలందరినీ ఏకం చేసి తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేసేందుకు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకత్వానికి సముచిత ప్రాధాన్యత కల్పించి తమపై విశ్వాసం ఉంచిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిలుక ఆనంద్, మల్యాల కరుణాకర్, అంబాల మహేష్, నల్లగొండ స్వామి, సుల్తానాబాద్ మండల నాయకుడు గుర్రం శ్రీనివాస్, ఓదెల మండల నాయకుడు పల్లె శ్రీనివాస్, అంతర్గాం మండల నాయకుడు రాజ్‌కుమార్ యాదవ్, పెద్దపల్లి మండల నాయకుడు సీహెచ్ హనుమన్నతో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఉచిత వైద్య శిబిరం

- మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి
- రహదారి భద్రతా నిబంధనలు పాటించాలి: సీపీ అంబర్ కిషోర్ ఝూలి



**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 16**

రామగుండం పోలీస్ కమిషనరేట్, మంచిర్యాల జోన్, కాసిపేట మండలం లోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా, పోలీసుల సామాజిక బాధ్యతలో భాగంగా మెడీలైఫ్ హాస్పిటల్, సన్‌రైజ్ హాస్పిటల్, మంచిర్యాల వారి సహకారంతో గురువారం దేవాపూర్ పోలీసులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌లకు గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం,పలికారు. నుదుటిపై తిలకం దిద్ది,తలపాగా చుట్టి,పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం సంప్రదాయ వాయిద్యాలు,గిరిజన సాంస్కృతిక నృత్యాల నడుమ వారిని కార్యక్రమ వేదికకు,తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో కూడా విద్య,వైద్యం,రవాణా వంటి మౌలిక సదుపాయాలు గణనీయంగా అభివృద్ధి చెందడం ఆనందదాయక మన్నారు. గ్రామాల్లో మంచి పాఠశాలలు ఏర్పాటు కావడంతో పిల్లలు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలు కూడా మెరుగైన స్థాయిలో విద్యను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ఉంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా రాకపోకలు సాగించే పరిస్థితి నెలకొందన్నారు. మహిళా సంఘాలు స్వయం ఉపాధి, రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడం అభివృద్ధికి మంచి సంకేతమని తెలిపారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలని, యువతతో పాటు కుటుంబ సభ్యులెవరూ మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తిని, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం,చేస్తాయని,అందరూ వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారే వాహనాలు నడపాలని,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని సూచించారు. ఈ సూచనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే కుటుంబాలు సురక్షితంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎల్లప్పుడూ సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటుందని,ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరిస్తూ శాంతియుత, సురక్షిత,అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను ప్రత్యేకంగా,అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు, గ్రామస్థులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజిషియన్, పల్మనాలజీ (ఊపిరితిత్తుల వైద్యం),గైనకాలజీ (స్త్రీల వైద్యం), ఆర్థోపెడిక్స్ (ఎముకలు,కీళ్ల వైద్యం),జనరల్ సర్జరీ, రేడియాలజీ, ఆప్తాల్మాలజీ (కంటి వైద్యం) విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలందించారు. అలాగే రక్తపోటు (బీపీ),రక్తంలో చక్కెర పరీక్ష (జి ఆర్ బి ఎస్), ఈసీజీ,పీఎఫ్‌టీఈ (ఊపిరితిత్తుల పనితీరు పరీక్ష),2డీ,ఎకో, అల్ట్రాసౌండ్, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని,నిపుణులైన వైద్యుల ద్వారా తమ ఆరోగ్య సమస్యలకు సలహాలు,చికిత్స పొందాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రమేష్, దేవాపూర్ ఎస్ఐ గంగారం,కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి ఎస్ఐ నరేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్,మెడీలైఫ్ హాస్పిటల్ వైద్యులు డా.కుమారస్వామి, డా.గౌతమ్,డా. సిరిపురం శ్రీనివాస్, డా.అభినయ్,డా. బోస్,డా.స్వాప్రిక, సన్‌రైజ్ హాస్పిటల్స్‌కు చెందిన డా. రాజ్‌కుమార్,స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు,యువత, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

### ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 16**

జగిత్యాల లో 4 దశాబ్దాలుగా ప్రజలకు నిరంతరం సేవలో రోటరీ క్లబ్ ఉండడం అభినందనీయం అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కొనియాడారు. జగిత్యాల రోటరీ క్లబ్ - ఆపి ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్ - రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్డులోని సత్య హరిశ్చంద్ర వైకుంఠధామంలో 3 డెడ్ బాడీ ఫ్రీజర్ లను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేయడంతో పాటుగా, వైకుంఠధామంలో మొక్కలు నాటడం, అక్కడ ప్రజల సౌకర్యం కోసం కూర్చునే బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యా వైద్య రంగాలలో అభివృద్ధికి స్వచ్ఛందసంస్థల ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఆపి కార్యనిర్వాహక సభ్యురాలు శ్రీమతి రాధికా సంజయ్ కుమార్, వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి అరవ లక్ష్మీ రాజు,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ ,సిరిసిల్ల శ్రీనివాస్, ఏ వి ఎల్ ఎన్ చారి, టివి సూర్యం,కొత్త ప్రతాప్, త్రివేణి సాగర్, ఎన్నాకుల అశోక్, ఆంటోనీ ముత్తు తోపాటు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాజ్ కుమార్, బోడ్ల జగదీష్, ఏ సి ఎస్ రాజ, రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.



## శామీర్ పేట గ్రామంలో సర్ ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

**(వినోద్, ప్రజా తీర్పు, శామీర్ పేట్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) జులై 16**

ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి బిఎల్ఓ లకు సూచించారు. గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని శామీర్ పేట గ్రామంలో జరుగుతున్న సర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మను చౌదరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ వో లకు మొత్తం ఎన్ని ఎన్యుమరేషన్ ఫారాలు కేటాయించారు, ఇప్పటి వరకు ఎన్ని ఫారాలు అందించారు, తిరిగి ఎన్ని ఫారాలు తీసుకున్నారు అని బిఎల్ ఓలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తీసుకున్న ఫారాల డిజిటలైజ్ ఏవిధంగా చేస్తున్నారని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవసరమైన మేర సహాయం అందించాలని బిఎల్ఓలకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహాసీల్దారు సిహెచ్.శ్రీనివాస్, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎస్.వి.నూకరాజుకు పీహెచ్.డీ

**పటాన్ చేరు, జూలై 16 (ప్రజాతీర్పు)**



దీర్ఘకాలిక వాపు సంబంధిత వ్యాధుల చికిత్స కోసం పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి శ్రీధరాల వి. నూకరాజును డాక్టరేట్ వరించింది. 'దీర్ఘకాలిక వాపు సంబంధిత వ్యాధుల చికిత్స కోసం, వాహకం ద్వారా పనిచేసే వినూత్నమైన స్థానిక (టాపికల్) టెరిఫ్లునోమైడ్ ఔషధ రూపాల అభివృద్ధి' అనే శీర్షికతో ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ పవన్ కుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు డాక్టర్ నూకరాజు పరిశోధన, దైహిక దుష్ప్రభావాలను కనిష్ట స్థాయికి తగ్గిస్తూ, ఔషధాన్ని నేరుగా ప్రభావిత ప్రాంతానికి చేరవేసే లక్ష్యంతో, రుమటాయిడ్ ఆర్థరైటిస్, అటోపిక్ డెర్మటైటిస్ చికిత్స కోసం టెరిఫ్లునోమైడ్ యొక్క వినూత్న స్థానిక ఫార్ములేషన్లను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిందని తెలియజేశారు. ఈ అధ్యయనం, ఆశాజనకమైన చికిత్సా పనితీరుతో, సురక్షితమైన, లక్షిత, రోగికి అనుకూలమైన చికిత్సా పద్ధతులను అందిస్తూ, వ్యాధి-నిర్దిష్ట స్థానిక ఫార్ములేషన్లను విజయవంతంగా అభివృద్ధి చేసిందన్నారు. ఈ పరిశోధన భవిష్యత్ క్లినికల్ అభివృద్ధి, వాణిజ్యీకరణకు బలమైన సామర్థ్యాన్ని కూడా ప్రదర్శిస్తోందని, తద్వారా స్థానిక ఔషధ పంపిణీ పరిశోధనకు ఒక ముఖ్యమైన తోడ్పాటును అందిస్తుందని వివరించారు. డాక్టర్ నూకరాజు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మహాత్మా జ్యోతిభా పూలే బీసీ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**(జక్కుల ఫాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం) జూలై 16**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రామవరం: ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి ఆదేశాల మేరకు మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, టేకులపల్లిలో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఎంపీసీ, బైపీసీ, సీఈసీ) కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ స్పాట్ అడ్మిషన్లు జూలై 20, 2026 సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రామవరంలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ కొత్తగూడెం స్కూల్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్, ఎస్ఎస్‌సీ మార్కుల మెమో, స్టడీ సర్టిఫికేట్, ఆదాయ ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ, మూడు పాస్‌పోర్ట్ సైజు రంగు ఫొటోలతో పాటు అసలు ధ్రువపత్రాలు, రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు తీసుకురావాలని సూచించారు. ఏదైనా ధ్రువపత్రం అందుబాటులో లేకపోతే సమర్పించేందుకు ఒక వారం గడువు ఇవ్వబడుతుందని తెలిపారు. కళాశాలలో ఉచిత రెసిడెన్షియల్ విద్య, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, నెలకు నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మటన్, ప్రతిరోజూ ఒక గుడ్డు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, దుప్పటి, కార్పెట్, ట్రంక్ బాక్స్, షూస్, సాక్స్, టై, బెల్ట్, ఆధునిక సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, నీట్, ఈఏపీసెట్ ప్రత్యేక అధ్యయన మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణ, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం, క్రీడా సామగ్రి, ఎస్‌జీఎఫ్, ఇంటర్ సొసైటీ గేమ్స్, సీఎం కప్ పోటీలకు ప్రత్యేక శిక్షణ వంటి సౌకర్యాలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి స్పాట్ అడ్మిషన్లకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. మరిన్ని వివరాలకు 9182833213, 9703431825, 7569895883 నంబర్లను సంప్రదించాలని సూచించారు..



## వానలు కురవాలని గ్రామస్తుల పూజలు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి)జులై 16**

గార్ల స్థానిక మండల పరిధి ముల్కనూరు, పరిసర గ్రామాల్లో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కాంక్షిస్తూ గ్రామస్తులు గురువారం వరుణ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వర్షాలు కురిసి పంటలతో కలకలలాడాలని కోరుకుంటూ స్థానిక ఆలయంలో సాంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు మహిళలు మంగళ హారతులతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామములో వర్షం కోసం పూర్వీకుల నుండి వస్తున్న సాంప్రదాయ పద్ధతుల్లో వానదేవుడ్ని ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోండి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు ) జులై 16**

టేకులపల్లి :మండలంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు భూక్యాలాలు నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన టేకులపల్లి లో ప్రవేట్ విద్యాసంస్థల పేరుతో కోట్ల రూపాయలు ఫీజులు నిబంధనలకు విరుద్ధంగా తీసుకుంటున్న పర్యవేక్షణ చేయవలసిన మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తూ వారి పక్షాన నిల్చుంటున్నారు విద్యాహక్కు చట్టం ప్రకారం పేద ప్రజలకు 25 శాతం ప్రైవేట్ పాఠశాలలో ఉచితంగా అడ్మిషన్ ఇవ్వాలని నిబంధనలు ఉన్న వాటిని పర్యవేక్షించవలసిన అధికారి కూడా ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్నారు మండలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలు గిరిజన సంక్షేమ పాఠశాలలు పర్యవేక్షణ లేక ఇష్టానుసారం పనిచేస్తున్నారు అయినా పర్యవేక్షించవలసిన అధికారి ఎంఈఓ టీచర్ల పక్షాన వత్తాసు పలుకుతూ ప్రభుత్వ నిబంధనలను తూట్లు కొడుతున్నారు కావున మండల విద్యాశాఖ అధికారిపై రాష్ట్ర విద్యాశాఖ అధికారి నవీన్ నికోలస్ కి ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదును చేయడం జరిగిందని త్వరలో వీరి అందరి పైన సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుంటారని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భూక్య విరభద్రం, గుగులోత్ కృష్ణ, మురళి, వెంకటేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## నీటి విడుదల చేయకుండా రైతుల నోట్లో మట్టికొడుతారా

### కన్నెపల్లి మోటర్లు ఆన్ చేసి నీరందించాలని రాస్తారోకో

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )జూలై 16**

కన్నెపల్లి మోటర్లు ఆన్ చేసి మధ్యమానేరు లోకి నీటిని ఎత్తిపోసి అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి నీటిని ఎత్తిపోసి మధ్యమానేరు మరియూ అన్నపూర్ణ రిజర్వాయర్ల కింద వరి నాట్లు వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని రైతులందరికి కాలువలద్వారా వరి పంటలకు నీరునందించాలని అలాగే తాగునీరును అందించాలని పొత్తురు వంతెనపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాలుగోన్నారు

# నారాయణ పాఠశాలలో ఘనంగా విద్యార్థి నాయకుల పట్టాభిషేక వేడుక

**నర్సంపేట జూలై 16 ప్రజా తీర్పు**




గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఖాజీపేట లోని నారాయణ పాఠశాలలో విద్యార్థి నాయకుల పట్టాభిషేక వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా వరంగల్ జోనల్ డి.జి.ఎం. రిజ్వానాఇమ్రాన్, కాజీపేట పోలీసుస్టేషన్ ఎస్.హెచ్.ఓ జె. శ్యాంసుందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించాలని ఎట్టి పరిస్థితుల్లో మైనర్ డ్రైవింగ్ చేయవద్దని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ లో రీల్స్, సెల్ఫీలు చేసి అప్లోడ్ చేయవద్దని ఎందుకంటే ఇన్స్టాగ్రామ్ లోని మన డేటా సురక్షితం కాదని, సైబర్ నేరస్థులకు వజ్రాయుధమని మన సోషల్ మీడియా అకౌంట్ ను ట్రాప్ చేసి మన డివైస్ లోని డేటా ను దొంగిలించి మన ముఖాలతో న్యూడ్ వీడియో లతో బ్లాక్ మెయిల్ చేస్తారని, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి ఆన్లైన్ గేమ్స్ ఆడటం వల్ల వచ్చే నష్టాలు అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ వారి వారి మత గ్రంథాలను చదివినట్లు భారతీయ న్యాయ సంవిధాన్ ను తప్పకుండా చదవాలని, పాఠశాలలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులతో గెలుపును హుందాగా, బాధ్యత, అంకితభావం తో ఉండాలని భవిష్యత్తులో మంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుటలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను బ్యాడ్జెస్ పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రిసోర్స్ రిక్రూటర్ చంద్రమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ అనిత, జోనల్ కో ఆర్డినేటర్ లు ఆకుల సాయికృష్ణ, శ్యామల,శిరీష, ఆర్.ఎస్.టి. బానోత్ లకుపతి, అకడమిక్ డీన్ గణేష్, వి పి లు, అనూష, మౌనిక, హఫీజ్, ఎ ఓ గుంపుల చేరాలు, వీణకుమారి, హ్యారీరాజన్, బందెల వీరన్న, , మాధవి తదితరులు పాల్గొన్నారు.



# సమృద్ధిగా వర్షాలు కురవాలని గాలి దేవునికి మొక్కులు

**మంథని, జూలై-16 (ప్రజాతీర్పు)**

మంథని మండలంలోని గుంజపడుగు గ్రామంలో ముదిరాజ్ కులస్తులు, గ్రామ ప్రజలు కలిసి గ్రామ దేవతలైన గాలి దేవుడు, చిన్నయ్య--పెద్దయ్య దేవుళ్లకు సంప్రదాయబద్ధంగా మొక్కులు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఆనవాయితీ ప్రకారం ఈ ఏడాది కూడా గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఈ పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామ సంప్రదాయాలను పరిరక్షిస్తూ భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండెవెన సంధ్య బానేష్, మాజీ వైస్ ఎంపీపీ ఊదరి శంకర్, ఉదరి శంకర్, సాదుల తిరుపతి, నీరటి స్వామి, సాదుల ఓదెలు, పెయ్యాల సంతు, మట్ట తిరుపతి, శ్రీను జన్నె, మరాఠీ శ్రీను, ముదిరాజ్ పెద్దమనుషులు సాదుల చంద్రయ్య, మబ్బు బాణయ్య, ఉదరి శంకర్, కొంతం రాజుతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై ఎద్దు మృతి.. రైతుకు రూ. లక్ష నష్టం

**మంథని, జూలై-16 (ప్రజాతీర్పు)**



మంథని మండలంలోని గద్దలపల్లి (ధర్మారం) గ్రామానికి చెందిన రైతు పుల్లె సమ్మయ్యకు చెందిన ఎద్దు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. గురువారం పశువుల కొట్టంలో మేత మేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రవాహానికి గురికావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూపాయలు 1 లక్ష ఉంటుందని రైతు సమ్మయ్య తెలిపాడు. వ్యవసాయ పనులకు ఎంతో ఉపయోగపడే ఎద్దు కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి రైతుకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

# మాదన్నపేట 1వ వార్డు ప్రజల తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు

**నర్సంపేట జూలై 16 ప్రజా తీర్పు**



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేటలోని రెండు నల్లాల బావులు పూర్తిగా అడుగంటడంతో 1వ వార్డు ప్రజలు తీవ్రమైన తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మాదన్నపేట చెరువు నుండి 3 రోజులుగా సుమారు 400 మీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు చేసి, ఈ రోజు ఉదయం నుంచే మున్సిపల్ సిబ్బంది నిర్విరామంగా శ్రమించి నల్లాల బావులకు నీటిని అందించారు. దీంతో 1వ వార్డు ప్రజల తాగునీటి కొరత ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా ప్రజల సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి, నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ కి, సహకరించిన వాటర్ కమిటీ పొన్నం నరసింహ రెడ్డి, శ్రీరామోజు రోజారాణి, కంపెల్లి వీణ విజేందర్ రెడ్డి, ఇస్లావత్ రమ గోపి కౌన్సిలర్‌లకు, మున్సిపల్ కమిషనర్ కి, మున్సిపల్ సిబ్బందికిలి హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కొత్తకొండ మేఘన శ్యామ్‌రాజ్ కౌన్సిలర్, 1వ వార్డు, మాదన్నపేట నర్సంపేట మున్సిపాలిటీ.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీతో పాటే ఉద్యోగం

- ఏఈడిపి కోర్సుల్లో జాయిన్ అయితే మొదటి రెండేళ్లే డిగ్రీ తరగతులు
- చివరి సంవత్సరం స్కాలర్షిప్ తో కూడిన ఉద్యోగానికి సంబంధించిన శిక్షణ
- మీ లక్ష్యం ఉద్యోగమే అయితే సద్వినియోగం చేసుకోండి
- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 16**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎన్ని డిగ్రీలు చదివినా ఒక్క ఉద్యోగం కూడా రాని ప్రస్తుత పరిస్థితుల్లో.డిగ్రీ చదువు పూర్తికాకముందే ఉద్యోగానికి సంబంధించిన శిక్షణతో పాటు.ఇలా డిగ్రీ పూర్తికాగానే అలా ఉద్యోగాన్ని అందించే అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఇందుకు కారణం.కళాశాలలో అందిస్తున్న ఏఈడిపి డిగ్రీ కోర్సులే. అవును ఇది నిజం. ఇది నిజంగా నిజం. అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలిగిన అద్భుతం ఏఈడీపీ కోర్సులలో ఉంది. ఒకప్పుడు నగర ప్రాంతాలలో మాత్రమే అందుబాటులో ఉన్న ఏఈడిపి డిగ్రీ కోర్సులు ఇప్పుడు మన బెల్లంపల్లిలోనే లభిస్తుండడం విశేషం. ఈ ప్రాంత బడుగు, బలహీన, వెనుకబడిన, పేద విద్యార్థుల పాలిట వరం.

### అద్భుతమైన 5 కోర్సులు

ఏ ఈ డి పి అంటే అప్పరేంటికెషిప్ ఎంబేడ్డెడ్ డిగ్రీ ప్రోగ్రామీ బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రస్తుతం అద్భుతమైన ఐదు ఏఈడీపీ కోర్సులను అందిస్తోంది. అవి 1. బీఏ ఆనర్స్, 2. బీకాం బిఎఫ్ఎస్ఐ, 3. బీకాం ఈ-కామర్స్, 4. బీఎస్సీ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్, 5. బీఎస్సీ హార్టికల్చర్ అండ్ ల్యాండ్ స్కేపింగ్. ఈ కోర్సులు ఒక్కొక్కటి ఒక్కో అద్భుతంలా విద్యార్థుల పాలిట నిలుస్తున్నాయి.

### 1. బీఏ ఆనర్స్ లో

2. ఆర్ట్స్ విద్యార్థులు ఒక సబ్జెక్టును మూడేళ్లపాటు చదివి అందులో నిష్ణాతులు కావచ్చు. ఇది భవిష్యత్తులో వారికి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలలో మంచి ఫలితాలను ఇస్తుంది. ముఖ్యంగా బీఏ ఆనర్స్ కోర్సు ద్వారా యూపీఎస్సీ ఐఏఎస్, ఐపీఎస్,టీజీపీఎస్సీ - గ్రూప్ 1 వంటి ఉద్యోగాల సాధనలో ముందుండవచ్చు.

### 2. బీకాం బి ఎఫ్ ఎస్ ఐ ‘

3. బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్’ అనే ఈ కోర్సు చదవడం ద్వారా కామర్స్ విద్యార్థులు త్వరితగతిన బ్యాంకింగ్ సెక్టార్ లో ఉద్యోగాలు సాధించడానికి అవకాశం ఉంటుంది. మొదటి రెండు సంవత్సరాలు కళాశాలలో తరగతులు ఉంటాయి. చివరి సంవత్సరం సంబంధిత అంశంలో ఏడాది పాటు స్టైఫండ్ తో కూడిన శిక్షణ ఉంటుంది.

### 3. బీకాం ఈ-కామర్స్

4. ఈ కోర్సు చదివిన కామర్స్ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు ఈ-కామర్స్ రంగంలో అద్భుతమైన త్వరిత ఉపాధి అవకాశాలు ఉంటాయి. ఈ కోర్సులో కూడా మొదటి రెండేళ్లు మాత్రమే కళాశాలలో తరగతులు ఉంటాయి. చివరి ఏడాది స్టైఫండ్ తో కూడిన శిక్షణ ఉంటుంది.

### 4. బీఎస్సీ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్:

5. బెల్లంపల్లి లాంటి ప్రాంతంలో ఇలాంటి కోర్సు రావడమే అత్యంత అరుదైన విషయం. విశేషం. లైఫ్ సైన్స్ విద్యార్థులకు ఇదొక ప్రత్యేకమైన కోర్సు. ఫిషరీస్ కు మరియు ఆక్వా కల్చర్ కు సంబంధించిన ఈ కోర్సులో మొదటి రెండేళ్లు కళాశాలలో తరగతులు ఉంటాయి. చివరి ఏడాది స్టైఫెండ్ తో కూడిన శిక్షణ ఉంటుంది.

### 5. బీఎస్సీ హార్టికల్చర్ అండ్ ల్యాండ్ స్కేపింగ్:

6 హార్టికల్చర్ విభాగానికి మరియు లాండ్ స్కేపింగ్ విభాగానికి సంబంధించిన ఈ కోర్సు కూడా ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఉంటుంది. ఉపాధి అవకాశాలు కూడా బాగుంటాయి. ఈ కోర్సు కూడా రెండేళ్లు కళాశాలలో చదివి, చివరి ఏడాది స్టైఫండ్ తో కూడిన శిక్షణ పొందవలసి ఉంటుంది.

### విద్యార్థి ఉద్యోగానికి ప్రభుత్వ బాధ్యత

డిగ్రీ పూర్తి చేసిన చాలామంది విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోలేని పరిస్థితులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పనే లక్ష్యంగా ఏఈడీపి కోర్సులను డిగ్రీ స్థాయిల్లో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కోర్సులలో చేరిన విద్యార్థులకు మొదటి రెండేళ్ల పాటు ఆయా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో తరగతులు నిర్వహించి, చివరి ఏడాది సంబంధిత వివిధ సంస్థలతో మమేకమై విద్యార్థులకు స్టైఫండ్ అందజేస్తూనే శిక్షణ కూడా ఇప్పించనుంది. డిగ్రీ పూర్తి కాగానే ఉద్యోగం కూడా లభించనుంది. దీనికి సంబంధించిన పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ, సంబంధిత కళాశాలనే సంయుక్తంగా తీసుకుంటుంది. కాబట్టి ఈ కోర్సులలో చేరిన విద్యార్థులకు ఉద్యోగం కచ్చితంగా లభిస్తుంది. ఇది రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అందిస్తున్న హామీ.

### బీకాం టాక్సేషన్ తో టాక్స్ కన్సల్టెంట్

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఐదేళ్లుగా అందిస్తున్న బీకాం టాక్సేషన్ అనే ప్రత్యేక కోర్సుతో కూడా డిగ్రీ పూర్తి కాగానే మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. బీకాం టాక్సేషన్ కోర్సు చేయడం ద్వారా డిగ్రీ పూర్తి చేసిన వారు టాక్స్ కన్సల్టెంట్ గా విరివిగా అవకాశాలు పొందడానికి మార్గం ఉంటుంది. అందుకే ఈ కోర్సు గత ఐదేళ్లుగా ఈ కళాశాలలో ప్రత్యేకతను కలిగి ఉంది. ప్రతి సంవత్సరం ఈ కోర్సు ద్వారా డిగ్రీ పట్టాతో విద్యార్థులు బయటకు వెళ్తున్నారు. చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ)కు ప్రత్యామ్నాయంగా టాక్స్ కన్సల్టెంట్ జాబ్స్ లభ్యమవుతున్నాయి.

### సద్వినియోగం చేసుకోండి: ప్రిన్సిపాల్

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అందిస్తున్న ఏఈడిపి కోర్సులలో చేరి ఈ ప్రాంత విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. మునుపెన్నడూ లేనివిధంగా బెల్లంపల్లి ప్రాంతంలోనే లభిస్తున్న ఈ అవకాశాన్ని చక్కగా,ఉపయోగించుకోవాలని సూచించారు. డిగ్రీ పూర్తి కాగానే ఉద్యోగం సాధించి మంచి భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఈడీపీ కోర్సులతో పాటు బి,ఏ, బి,బీకాం. సీఏ,బీకాం బీకాం టాక్సషన్, బీఎస్సీ ఎంపీసీ ,బీఎస్సీ,బి,జెడ్,సి, కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959269975 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.



# భూభారతి రీ-సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:

## - పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూలై 16**

జగిత్యాల జిల్లాపెగడపల్లి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీ-సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పిలుపునిచ్చారు.ల్యాగలమర్రి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలుకతుర్తి రవి అధ్యక్షతన నిర్వహించిన భూభారతి రీ-సర్వే గ్రామసభకు తహసీల్దార్ నిజాముద్దీన్ గారితో కలిసి బుర్ర రాములు గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన భూభారతి కార్యక్రమానికి రైతులు పూర్తి సహకారం అందించి, రీ-సర్వే ద్వారా తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.అదేవిధంగా తహసీల్దార్ నిజాముద్దీన్ గారిని గ్రామాల్లో భూ రీ-సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ భూములను శాస్త్రీయంగా సర్వే చేయడం వల్ల రైతులందరికీ న్యాయం జరుగుతుందని, భూ వివాదాలు తగ్గుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ తనూజా రాణి, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో దొరికిన మొబైల్‌ను యజమానికి అప్పగించిన యువకుడు.. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

**మంథని, జూలై-16 (ప్రజాతీర్పు)**



నేటి సమాజంలో నిజాయితీ, మానవత్వం ఇంకా సజీవంగానే ఉన్నాయని మంథనికి చెందిన ఓ యువకుడు మరోసారి నిరూపించాడు. కరీంనగర్ నుంచి మంథనికి వస్తున్న బస్సులో గంగాపురికి చెందిన దురుకుర్తి చంద్రశేఖర్ తన మొబైల్ ఫోన్‌ను అనుకోకుండా పోగొట్టుకున్నాడు. అదే బస్సులో ప్రయాణిస్తున్న మంథని మున్సిపాలిటీ 5వ వార్డు కూచిరాజుపల్లి వాసి మాదేశి మహేష్ కుమార్‌కు ఆ మొబైల్ దొరికింది. వెంటనే ఫోన్‌కు వచ్చిన కాల్‌ను స్వీకరించి, యజమానిని సంప్రదించి ఎలాంటి ఆశలు లేకుండా బాధ్యతగా మొబైల్‌ను తిరిగి అప్పగించాడు. మొబైల్‌ను తిరిగి పొందిన దురుకుర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ, “మంచితనం అనేది నేర్పితే వచ్చేది కాదు... అది రక్తంలోనే ప్రవహించే సంస్కారం” అని పేర్కొన్నాడు. మహేష్ కుమార్‌లో కనిపించిన నిజాయితీ ఆయన తండ్రి మాదేశి ప్రభాకర్ నుంచి వచ్చిన గొప్ప విలువల ఫలితమని కొనియాడాడు. మాదేశి ప్రభాకర్ గతంలో కూడా తనకు దొరికిన బంగారం, మొబైల్ ఫోన్లు వంటి విలువైన వస్తువులను వాటి యజమానులకు అప్పగించి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాడని గుర్తుచేశాడు. అదే స్ఫూర్తిని మహేష్ కుమార్ కొనసాగిస్తూ తండ్రి కీర్తిని నిలబెట్టాడని ప్రశంసించాడు. “మొబైల్ పోగొట్టుకుని తీవ్ర ఆందోళనలో ఉన్న నాకు, నా ఫోన్‌ను మాత్రమే కాదు... మానవత్వంపై ఉన్న నమ్మకాన్ని కూడా తిరిగి ఇచ్చారు. మీ కుటుంబానికి, ముఖ్యంగా మీ తండ్రి అందించిన సంస్కారానికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. భగవంతుడు మీకు మరిన్ని విజయాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను” అని దురుకుర్తి చంద్రశేఖర్ తెలిపాడు. మాదేశి మహేష్ కుమార్ చూపిన ఈ నిజాయితీ స్థానికంగా ప్రశంసలు అందుకుంటూ, యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

# జిన్నారం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**పటాన్ చేరు, జూలై 16 (ప్రజాతీర్పు)**

సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించిన. జిన్నారం పోలీసు అధికారుల, సిబ్బంది పనితీరు ప్రశంసనీయం : ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు (16.07.2026) జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. జిన్నారం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లను సందర్శించారు. ఈ సందర్భంగా జిన్నారం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పటాన్‌చెరువు డీఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. సిబ్బందికి అందజేసిన కిట్ ఆర్టికల్స్‌ను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనపరచుకున్న, కేసులకు సంబంధించిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకొని, క్రైమ్ సంబంధించిన వాహనాలను సకాలంలో కోర్టులో డిపాజిట్ చేయాలని, అన్‌క్లెయిమ్డ్ వాహనాలను బహిరంగ వేలం ద్వారా డిస్పోజ్ చేయాలని ఆదేశించారు అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రతి రికార్డును అప్డేట్ గా ఉంచాలన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పెద్దలు, యువతతో సమన్వయం కలిగి శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలను పరిశీలిస్తూ, వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, పగలు, రాత్రి బీట్‌లలో వారిని తరచూ తనిఖీ చేసి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో పరిశ్రమలు ఉండటంతో వలస కార్మికులు (మైగ్రెంట్ లేబర్) ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఆస్తి సంబంధిత నేరాలు జరిగే అవకాశాలు కూడా అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను క్రైమ్ ప్రోన్ ఏరియాలుగా గుర్తించి, బ్లాక్ స్పాట్లుగా అభివృద్ధి చేసి, పగలు-రాత్రి బీట్ విధుల్లో నిఘా



మరింత పెంచాలని ఎస్‌హెచ్ఓకు సూచించారు. నేరాల నియంత్రణ, నేరాల ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తూ, గ్రేవ్ కేసులలో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, ఎలాంటి రికార్డులు పెండింగ్‌లో లేకుండా చూసి, అవసరమైన సూచనలు ఎస్‌హెచ్ఓలకు అందించాలని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, యువ కానిస్టేబుళ్లు అన్ని రకాల విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, భవిష్యత్తులో స్టేషన్ రైటర్లుగా ఎదగాలని సూచించారు. తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్‌ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్-1 నుండి పార్ట్-5 వరకు ఎలాంటి పెండింగ్ లేకుండా సీసీటీఎన్ఎస్-2.0లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి వర్టికల్ వారీగా విధులు కేటాయించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు సూచించారు జిన్నారం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, విధుల నిర్వహణలో మరింత కష్టపడి పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా ఎస్పీ వెంట పటాన్‌చెరువు డీఎస్పీ ప్రభాకర్, జిన్నారం సీఐ పి. రమణారెడ్డి, ఎస్‌హెచ్ఓ హనుమంతు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు

# నర్సంపేట మోడల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ డా. సత్యశారద

**నర్సంపేట, జూలై 16, ప్రజా తీర్పు ప్రతినిధి:**



జిల్లా నర్సంపేట పాకాల రోడ్డులోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల (మోడల్), ఇంగ్లీష్ మీడియంను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద గురువారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణనుపరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస సామర్థ్యం, పాఠ్యాంశాలపై అవగాహనను ప్రశ్నల ద్వారా పరీక్షించారు. విద్యార్థులు చురుకుగా చదువుపై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం నాణ్యత పెంపు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల కోసం సమర్థవంతమైన బోధనా విధానాలను అమలు చేయాలని సూచించారు ఉపాధ్యాయులనుఆదేశించారు. ప్రతి విద్యార్థి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్గదర్శకత్వంఅందించాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రత, మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకంఅమలు, బోధన--అభ్యాస వాతావరణాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రధానోపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాలలో పరిశుభ్రంగా ఉండేలాచూడాలనిఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్నవిద్యాకార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని ఉపాధ్యాయులనుఆదేశించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, జీవన నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను సమగ్ర వ్యక్తిత్వంతో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈసందర్భనలో ఆర్డిఓ నర్సంపేట ఉమారాణి, నర్సంపేట తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి పాఠశాలప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూలై 16**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత ఆధ్వర్యంలో ధర్మపురి, గొల్లపెల్లి మండలంలోని నాగారం, అబ్బాపూర్ గ్రామాల్లో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిదిలో వున్నా ాబతీజవఎ ఖఅస దీశీబఅఋతీఎ ాాష్, 1923 గురించి మరియు సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి ఇట్టి గ్రామ సభలో గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, గొల్లపెల్లి తహసీల్దార్ లు శ్రీనివాస్, మాజీద్, సంబంధిత సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహిళసంఘాల మీద సర్పంచ్ పెత్తనం ఏంటి?

- సముద్రాల ఉపసర్పంచ్ సింగరయ్య

**(రవీందర్, ప్రజాతీర్పు హుస్నాబాద్) జులై 16**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో మంచిగా నడుస్తున్న మహిళా సంఘాల్లో గ్రామ సర్పంచ్ అట్ల శ్రీనివాస్ చిచ్చుపెట్టి గొడవలకు దారి తీస్తున్నాడని ఆ గ్రామ ఉపసర్పంచ్ మరియు బీఆర్ఎస్ నాయకుడు చింతకింది సింగరయ్య ఆరోపించారు. బుధవారం రోజున ఐకెపి భవనంలో ఒక మహిళ సిఏ అని కూడా చూడకుండా మీదికి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సీఏ లను ప్రశ్నించడానికి, తీసేయడానికి నీకేమి అధికారం ఉంది. ఐకెపి పై అధికారులు సిఎ లు అవినీతికి పాల్పడితే ఉన్నతాధికారులు ఎంక్వయిరీ చేసి వారిని సస్పెండ్ చేస్తారు. మహిళా సంఘాల మీద సర్పంచి రాజకీయం చేయడం సరికాదని హెచ్చరించారు.

## తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామంలో కొణతం భాగ్యమ్మ హత్య కేసులో నిందితురాలి అరెస్ట్

- ఆస్తి కోసం అత్తను హత్యచేసిన కోడలు.
- సహజ మరణంగా చిత్రీకరించారు, కేసు ఛేదించిన తుంగతుర్తి పోలీసులు.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 16**



తూర్పుగూడెం గ్రామంలో మృతి చెందిన కొణతం భాగ్యమ్మ మృతి పై అమే కూతురు ఉప్పు శోభారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుంగతుర్తి పోలీస్ వారు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని విచారణ చేయగా మృతురాలి యొక్క కోడలు అయిన కొణతం మధుర హత్య చేసినట్లు గుర్తించి నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగినది అని సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపినారు, బాగ్యమ్మకు సుమారు 6 ఎకరాల భూమి తూర్పుగూడెం గ్రామంలో ఉన్నది. అట్టి భూమి లో పిర్యాదురాలు అనగా మృతురాలు కూతురు శోభ తనకు భాగం కావాలని తుంగతుర్తి కోర్ట్ లో కేసు ఫైల్ చేయడం జరిగినది. అప్పటినుండి వారి మద్య గొడవలు జరుగుతున్నాయి శ్రీ. ఆ క్రమములో తేదీ 26-04-2026 రోజున నిందుతురాలు ఇంటిలో లేని సమయములో పిర్యాదురాలు తల్లిని కలిసి భూమి వాటా విషయం అడిగి వెళ్ళినది. నిందుతురాలు ఆదేరోజు రాత్రి ఇంటికి వచ్చినది, తేధి: 27-04-2026 రాత్రి రోజు మాదిరిగా నిందుతురాలు కల్లు త్రాగిన తరువాత 09:00 గంటల సమయములో మృతురాలు మరియు నిందుతురాలు ఇంట్లో ఉండగా, పిర్యాది వచ్చిన విషయం చెప్పుతూ, శోభ భూమి అడుగుతున్నది. కనీసం 2 ఎకరలన్న ఇవ్వమని నిందుతురాలు కి చెప్పగా, భూమిని దక్కించుకొనే విషయమై చంపాలన్న ఉద్దేశ్యంతో నిందుతురాలు, మృతురాలిని గట్టిగా నేలపై నెట్టివేయగా కింద పడిపోయింది. మరలా ఆమె మళ్లీ లేచి నిలబడగా, నిందుతురాలు మరోసారి ఆమెను వెనుకనుండి చేతులతో మెలివేసి మంచం మీదకు నెట్టినది. కొద్దిసేపటి తరువాత ఆమె అక్కడే మరణించింది. ఇట్టి విషయాన్ని నిందుతురాలు, మృతురాలు తనంతట తానే, మంచశీ మీద నుండి కిందబడి చనిపోయింది అని, వారి బందువులకు ఫోన్ చేసి చెప్పి నమ్మించినది. మృతురాలి అంత్యక్రియల సమయశీ లో స్నానం చేయిస్తుండగా, పిర్యాదురాలు, వారి బందువులు మృతురాలు వంటి పై గాయాలు గమనించి, పిర్యాధు చేయగా, కేసు నమోదు చేసుకొని, విచారణ చేయగా పై విషయం తెలిసినది. తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధి తూర్పుగూడెం గ్రామంలో జరిగిన కొణతం భాగ్యమ్మ హత్యకు సంభందించి నిందితురాలిని తేధి : 15-07-2026 రోజున అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించామని సూర్యాపేట డి.ఎస్.పి ప్రసన్నకుమార్ అన్నారు మరియు తుంగతుర్తి సర్కిల్ సి ఐ బి. ఉపేందర్ రావు, లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. స్వాదీనము చేసుకున్న వాటి వివరములు: ఒక సెల్ ఫోన్ స్వాదీనం అరెస్ట్ చేయబడిన నింధితురాలి వివరములు: కొణతం మధుర, ఓ/శీ శ్రీనివాస రావు (లేట్), వయసు; 50 సంవత్సరములు, వృత్తి; వ్యవసాయం, నివాసం: తూర్పుగూడెం గ్రామం, తుంగతుర్తి మండలం, సూర్యాపేట జిల్లా

# పాకాల తూములు ఎత్తి, నారుమళ్లకు వెంటనే నీటిని విడుదల చేయాలి: బీఆర్ఎస్ డిమాండ్

**నర్సంపేట జూలై 16 ప్రజా తీర్పు**



ఖానాపూర్ మండల కేంద్రం నుండి 200 బైక్‌లతో పాకాల తూము వరకు భారీ ర్యాలీ.. పోలీసుల ఆంక్షలను చేధించి తూము గేట్లు తెరిచిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు.. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని చారిత్రాత్మక పాకాల సరస్సు తూము గేట్లను వెంటనే ఎత్తి, ఎండిపోతున్న నారుమళ్లకు, సాగు భూములకు నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన డిమాండ్ చేస్తోంది. వానకాలం సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా, రైతులు సాగు పనుల్లో నిమగ్నమైనా. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరమైన నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నారు. నీరు అందక రైతులు పోసిన నారుమళ్లు బీడు వారుతుంటే, ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే మాత్రం కాలయాపన చేస్తూ అన్నదాతల పొట్ట కొడుతున్నారు. (జూలై 16) నాటికి పాకాల తూములు ఎత్తి నీటిని విడుదల చేయకపోతే రైతులతో కలిసి బీఆర్ఎస్ శ్రేణులే స్వయంగా గేట్లు ఎత్తుతామని ముందే హెచ్చరించడం జరిగింది. ఇందులో భాగంగానే ఈరోజు ఖానాపూర్ మండల కేంద్రం నుండి దాదాపు 200 బైక్‌లతో బీఆర్ఎస్ నాయకులు, రైతులు భారీ ర్యాలీగా బయలుదేరి పాకాల తూము వద్దకు చేరుకున్నారు. పోలీసుల ఆంక్షలను, అడ్డంకులను చేధించుకుంటూ ముందుకు సాగి, చివరకు పాకాల తూము గేట్లను తెరిచి నారుమళ్లకు సాగునీటిని విడుదల చేయడం జరిగింది. పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో నిండిన పాకాల.. నేడు కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల ఎడారిగా? గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, దశాబ్దాల నాటి రైతాంగ కలను సాకారం చేశారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను పాకాలకు తరలించేందుకు రామప్ప సరస్సు నుండి పాకాల వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా పైప్ లైన్ ప్రాజెక్టును పూర్తి చేయించారు. కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి, డబ్బావాగు మీదుగా గోదావరి జలాలను పాకాల సరస్సులోకి తెచ్చి, రెండు పంటలకు ఢోకా లేకుండా నిరంతరం నీరుండేలా ప్రణాళిక చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అంత కష్టపడి ప్రాజెక్టును నింపి సిద్ధంగా ఉంచితే, నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేల నిర్లక్ష్య ధోరణి వల్ల ఆ నీటిని రైతులకు సమయానికి విడుదల చేయలేక చేతులెత్తేయడం సిగ్గుచేటు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, పోలీసులను అడ్డుపెట్టుకుని నిరసనకారులపై లాఠీఛార్జ్ చేయడం, అక్రమంగా అరెస్టులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమైన చర్య.

**బీఆర్ఎస్ డిమాండ్లు:**

తక్షణ నీటి విడుదల: రామప్ప-పాకాల లింక్ ద్వారా లభ్యతగా ఉన్న నీటిని ఎలాంటి ఆలస్యం లేకుండా పాకాల తూముల ద్వారా నారుమళ్లకు నిరంతరాయంగా అందేలా చూడాలి. నిర్లక్ష్య ధోరణి వీడాలి:లిలి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వం తమ మొండి వైఖరిని వీడి ఎండిపోతున్న పంటలను కాపాడి, అన్నదాతలను ఆదుకోవాలి... అక్రమ అరెస్టుల నిలిపివేత:లిలి రైతుల కోసం పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , నర్సంపేట మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఖానాపురం గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ లను పోలీసులు అరెస్టు చేసి ఖానాపూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే బీఆర్ఎస్ పార్టీ.. పాకాల నీటి విడుదల కోసం, అన్నదాతల హక్కుల కోసం తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని ఈ ప్రెస్ నోట్ ద్వారా హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు బుస అశోక్, వల్లెపు శ్రీనివాస్, బందరపు శ్రీను,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాపేట రోడ్డులో యూనియన్ బ్యాంకు సమీపంలో ప్రమాదకర హోల్

ప్రమాదం జరిగితే గానీ పట్టించుకోరాలి

**నర్సంపేట, జూలై 16, ప్రజా తీర్పు ప్రతినిధి:**



ద్వారకాపేటరోడ్డులోయూనియన్ బ్యాంకు సమీపంలో రోడ్డుపై ఏర్పడిన పెద్ద హోల్ వాహనదారులు, పాదచారులకు ప్రమాదకరంగా మారింది. ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో హోల్ స్పష్టంగాకనిపించక పోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలంలో ఈ హోల్ నీటితో నిండిపోవడంతో ప్రమాద తీవ్రత మరింత పెరుగుతుందని అంటున్నారు. ప్రమాదం జరిగిన తర్వాతే అధికారులు స్పందిస్తారా?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే ఈ హోల్ పై కప్పు వేసి రోడ్డును మరమ్మతు చేసి, ప్రజల ప్రాణాలకు ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు.



## నర్సంపేటలో ఎస్ఐఆర్ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. సత్యశారద

**నర్సంపేట, జూలై 16, ప్రజా తీర్పు ప్రతినిధి:**

ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా. సత్యశారద గురువారం నర్సంపేట పట్టణంలోని వల్లభ్‌నగర్, సాయినగర్ కాలనీ 149,156,159 పోలింగ్ కేంద్రాల పరిధిలో పర్యటించి బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు) ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి అయిన ఓటర్ల వివరాల నమోదు పత్రాల డిజిటలైజేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి బీఎల్ఓల పనితీరుపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ప్రతి అర్హుడైన ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం లో వివరాలను పరిశీలించి చూడాలని, ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి నిర్దేశిత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని బీఎల్ఓలు, పర్యవేక్షణ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి తాసిల్దార్ హరిచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ల్యాండ్ చీటింగ్ కేసులో నిందితుడినీ అరెస్టు చేసిన చివ్వెంల పోలీసులు., రిమాండ్‌కు తరలింపు

- వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న నిందితుడు.
- లేని భూమిని ఉన్నట్లుగా, ఇతరులకు చెందిన భూమి తనదిగా చూపి అమాయక ప్రజలకు అమ్ముతూ డబ్బులు తీసుకుని మోసానికి పాల్పడుతున్న నిందితుడు.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 16**

అయిలాపురం గ్రామ శివారులో ఉన్న భూమిని ప్లాట్లుగా విక్రయిస్తానని చెప్పి, ఇతరుల భూమిని తనదిగా నమ్మబలికి కోడదల వెంకన్న, కోడదల కనకయ్యల వద్ద నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేసిన కాసర్ల సురేందర్ రెడ్డి, అనంతరం భూమిని రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో బాధితుడు కోడదల వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది దీని దర్యాప్తు చేసి నిందితున్ని రిమాండ్ కు తరలించడం జరిగినది అని సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్ తెలిపినారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న నిందితుడు, లేని భూమిని ఉన్నట్లుగా, ఇతరులకు చెందిన భూమి తనదిగా చూపి అమాయక ప్రజలకు అమ్ముతూ డబ్బులు తీసుకుని మోసానికి పాల్పడుతున్నట్లు గుర్తించాం అన్నారు. కేసు దర్యాప్తును చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ చేపట్టగా, విచారణలో సంబంధిత భూమి కాసర్ల సురేందర్ రెడ్డికి చెందినది కాదని, ఇతరుల భూమిని తనదిగా చూపించి బాధితులను మరియు ఇతరులను కూడా మోసం చేసినట్లు తెల్సింది. భాదితులు ఎవరైనా ఉంటే పోలీస్ ల ను ఆశ్రయించగలరు దర్యాప్తులో సేకరించిన ఆధారాల మేరకు నిందితుడు కాసర్ల సురేందర్ రెడ్డి ను ఈ రోజు సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. రాజశేఖర్ అరెస్టు చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించింది. భూముల కొనుగోలు, విక్రయాల సందర్భంగా సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, యాజమాన్య హక్కులను రెవెన్యూ అధికారుల ద్వారా ధృవీకరించుకున్న అనంతరమే లావాదేవీలు నిర్వహించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

## టీఎంసీ మరో రాజ్యసభ ఎంపీ రాజీనామా

తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధి నాయకురాలు మమతా బెనర్జీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన నటి కోయెల్ మల్లిక్ గురువారం తన ఎంపీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఢిల్లీలో కలిసిన వెంటనే ఆమె తన రాజీనామాను ప్రకటించారు. నాలుగు నెలల క్రితమే ఆమె ఎంపీగా నామినేట్ అయ్యారు. తన రాజీనామాకు గల కారణాన్నివెల్లడించలేదు. పార్లమెంట్ సమావేశాలు జరగడానికి నాలుగు రోజుల ముందు ఆమె ఈ నిర్ణయం తీసుకోవడం కీలక పరిణామంగా మారింది.

## ఇంగ్లండ్‌దే రెండో వన్డే

# 4 వికెట్ల తేడాతో ఓడిన భారత్




స్వల్ప లక్ష్య ఛేదనలో ఆరంభంలోనే కీలక వికెట్లు కోల్పోయినా.. వెటరన్ బ్యాటర్ జో రూట్ (133 బంతుల్లో 9 ఫోర్లతో 99 నాటౌట్) అద్భుత పోరాటంతో రెండో వన్డేలో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. గురువారం జరిగిన ఈ పోరులో తొలుత భారత్ 44 ఓవర్లలో 233 పరుగులకే ఆలౌటైంది. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (71 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులతో 66), విరాట్ కోహ్లీ (66 బంతుల్లో 8 ఫోర్లతో 65) అర ?ధశతకాలతో సత్తా చాటారు. ఇంగ్లిష్ బౌలర్లలో ఆర్చర్ (3/47), అట్కిన్సన్ (3/50) తలో మూడు వికెట్లు తీశారు. అనంతరం ఇంగ్లండ్ 44.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. బెన్ డకెట్ (0), జాకబ్ బెథెల్ (4)తో పాటు కెప్టెన్ హ్యారీ బ్రూక్ (16) నిరాశపరచడంతో ఆతిథ్య జట్టు ఓ దశలో 53/3తో నిలిచినా.. సామ్ కరన్ (26), బట్లర్ (17), విల్ జాక్స్ (30), అట్కిన్సన్ (23 నాటౌట్)తో కీలక భాగస్వామ్యాలు నిర్మించిన రూట్ జట్టును గెలిపించాడు. అతనికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య మూడో వన్డే లార్డ్స్ స్టేడియంలో జరుగుతుంది.

**ఆదుకున్న కోహ్లీ, శ్రేయస్**

కోహ్లీ, శ్రేయస్ ఆదుకోవడంతో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఆ మాత్రం స్కోరైనా చేయగల్గింది. గిల్ (31) వేగంగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. రోహిత్ (26) గత మ్యాచ్ మాదిరిగానే తడబడి మరోసారి నిరాశపరచగా కేఎల్ రాహుల్ స్థానంలో జట్టులోకి వచ్చిన ఇషాన్ (1) కూడా విఫలమయ్యాడు. ఈ క్రమంలో అయ్యర్‌తో కలిసి విరాట్ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. తనదైన ట్రేడ్‌మార్క్ షాట్లతో అలరించిన కోహ్లీ.. కరన్ బౌలింగ్‌లో బౌండరీతో తన కెరీర్‌లో 78వ హాఫ్ సెంచరీని పూర్తిచేశాడు. కానీ ఆ తర్వాత కొద్దిసేపటికే ఆర్చర్ రెండో స్పెల్‌లో అదిల్ రషీద్‌కు క్యాచ్ ఇవ్వడంతో భారత్ నాలుగో వికెట్ కోల్పోయింది. సుందర్ (2) సైతం విఫలమవగా ఆర్చర్ ఒకే ఓవర్లో అక్షర్ (1), దూబే (0)ను ఔట్ చేసి పర్యాటక జట్టును కోలుకోనీయకుండా చేశాడు. చివర్లో బుమ్రా (20 నాటౌట్) కీలక పరుగులు చేసినా.. అట్కిన్సన్ 44వ ఓవర్లో అయ్యర్‌తో పాటు ప్రసిద్ధ్‌నూ ఔట్ చేసి భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

# క్వార్టర్స్‌కు సింధు



క్వార్టర్స్‌కు సింధు డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సింధు.. 21-16, 21-14తో ప్రపంచ ఐదో ర్యాంకర్ హా యు (చైనా)కు షాకిచ్చింది. డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సింధు.. 21-16, 21-14తో ప్రపంచ ఐదో ర్యాంకర్ హా యు (చైనా)కు షాకిచ్చింది. 35 నిమిషాల్లోనే పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో తెలుగమ్మాయి.. తొలి గేమ్‌లో రిథమ్ అందుకున్నాక వెనక్కి తిరిగి చూసుకోలేదు. రెండో గేమ్‌లో 8-0 ఆధిక్యంలో ఉన్న ఆమె ఆ తర్వాత ప్రత్యర్థి నుంచి ప్రతిఘటనేమీ లేకుండానే గేమ్‌తో పాటు మ్యాచ్‌నూ ముగించింది. క్వార్టర్స్‌లో సింధు.. జపాన్‌కే చెందిన నొజొమి ఒకుహారాతో తలపడనుంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో- ధృవ్ కపిల 20-22, 17-21తో టాప్ సీడ్ ఫెంగ్ యాన్ ఝె-హువాంగ్ డాంగ్ పింగ్ (చైనా) చేతిలో పోరాడి ఓడారు.

# అమన్‌కు స్వర్ణం



భారత యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ బుడాపెస్ట్ ర్యాంకింగ్ సిరీస్‌లో స్వర్ణంతో సత్తాచాటాడు. పురుషుల 57 కిలోల ఫ్రీస్టయిల్ క్యాటగిరీలో అతడు 13-3తో రాబర్ట్ డింగాష్విలి (జర్మనీ)ని ఓడించి పసిడి పతకం నెగ్గాడు. అమన్‌తో పాటు పురుషుల 61 కిలోల ఫ్రీస్టయిల్ విభాగపు కాంస్య పోరులో దీపక్ 9-8తో నురద్దిన్ నవ్రుజొవ్ (అజర్‌బైజాన్)పై గెలిచి మెడల్ గెలిచాడు.




## 266.. ఉఫ్.. టీ20ల్లో అత్యధిక ఛేదన

### 51 సిక్సులు.. 3 శతకాలతో రికార్డుల మోత

ఓక్లాండ్ (యూఎస్): మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)లో వాషింగ్టన్ ఫ్రీడమ్, ఎంఐ న్యూయార్క్ మధ్య గురువారం జరిగిన హైస్కోరింగ్ థ్రిల్లర్ రికార్డుల దుమ్ముదులిపింది. న్యూయార్క్ నిర్దేశించిన 267 పరుగుల లక్ష్యాన్ని వాషింగ్టన్.. మరో 8 బంతులుండగానే 18.4 ఓవర్లలో ఊదేసి ఈ ఫార్మాట్‌లో అత్యధిక ఛేదనను నమోదుచేసింది. ఆ జట్టు తరఫున వికెట్‌కీపర్ ఆండ్రీస్ గౌస్ (51 బంతుల్లో 10 ఫోర్లు, 12 సిక్సులతో 132),కెప్టెన్ స్టీవ్ స్మిత్ (48 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సులతో 110 నాటౌట్) దంచికొట్టారు. 2026 ఐపీఎల్‌లో పంజాబ్.. ఢిల్లీపై 265 రన్స్ ఛేదించడమే ఇప్పటిదాకా టీ20ల్లో హయ్యస్ట్ ఛేజ్. మొదట బ్యాటింగ్ చేసిన న్యూయార్క్ సారథి నికోలస్ పూరన్ (33 బంతుల్లో 5 ఫోర్లు, 13 సిక్సులతో 106), కీరన్ పొలార్డ్ (25 బంతుల్లో 1 ఫోర్, 8 సిక్సులతో 64) సిక్సర్ల జడివాన కురిపించారు. కానీ బౌలర్లు తేలిపోవడంతో ఆ జట్టుకు పరాభవం తప్పలేదు. ఇక ఒక మ్యాచ్‌లో ముగ్గురు శతకాలు సాధించడం కూడా టీ20ల్లో ఇది మొదటిసారి. రెండు జట్ల తరఫున ఏకంగా 51 సిక్సర్లు నమోదవడం కూడా ఇదే ప్రథమం. గౌస్, స్మిత్ మూడో వికెట్‌కు 89 బంతుల్లోనే ఏకంగా 241 పరుగులు జోడించారు. ఈ ఫార్మాట్‌లో ఇది మూడో అత్యధిక భాగస్వామ్యం.

## వివాదాస్పద బ్యానర్ ప్రదర్శించిన అర్జెంటీనా ప్లేయర్లు.. చర్యలు తీసుకోనున్న ఫిఫా




ఫిఫా వరల్డ్‌కప్‌లో అర్జెంటీనా ఫుట్‌బాల్ ప్లేయర్లు వివాదాస్ప రీతిలో బ్యానర్లు ప్రదర్శించారు. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో గెలిచిన తర్వాత అర్జెంటీనా ఆటగాళ్లు సంబరాలు జరుపుకున్నారు. అయితే మైదానంలోనే ఆ ప్లేయర్లు ఓ బ్యానర్‌ను ప్రదర్శించారు. ఫాక్‌ల్యాండ్స్‌కు మద్దతు ఇచ్చే రీతిలో ఉన్న బ్యానర్‌ను ఆటగాళ్లు పట్టుకున్నారు. దీనిపై వివాదం చెలరేగింది. లాస్ మాల్వినాస్ సన్ అర్జెంటీనాస్ అని బ్యానర్‌లో రాసింది. అర్జెంటీనాకే ఫాక్‌ల్యాండ్స్ చెందుతాయన్న అర్థం వచ్చే రీతిలో బ్యానర్ ఉన్నది. అట్లాంటిక్ సముద్రంలో ఉన్న ఫాక్‌ల్యాండ్స్ దీవులు ఒకప్పుడు బ్రిటన్ ఆధీనంలో ఉన్నాయి. అయితే ఆ దీవులు తమకే చెందుతాయని అర్జెంటీనా పోరాడుతోంది. ఈ నేపథ్యంలో అర్జెంటీనా ఫుట్‌బాల్ ప్లేయర్లు .. బ్యానర్లు ప్రదర్శించడం వివాదానికి దారి తీసింది. ఫుట్‌బాల్ ప్లేయర్లు రాజకీయ సంకేతాలు ఇవ్వడం సరికాదు అని అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. 1982లో ఈ రెండు దేశాల మధ్య ఆ దీవుల కోసం యుద్ధం కూడా జరిగింది. ఆ యుద్ధంలో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 2014లో అర్జెంటీనా ప్లేయర్లు ఇలాగే ఓ వివాదాస్పద బ్యానర్‌ను ప్రదర్శించారు. అప్పుడు ఆ జట్టుకు 20 వేల పౌండ్ల జరిమానా వేశారు. అయితే తాజాగా జరిగిన ఘటన పట్ల దర్యాప్తు చేపట్టనున్నట్లు ఫిఫా అధికారులు చెబుతున్నారు.



## కొరియన్ కనకరాజు మాస్ బాంబ్.. పెద్ద ప్లస్ అవుతుందా?

ఇప్పటికే టీజర్ తో ఆసక్తి రేపిన మూవీంత్రం.. ఇప్పుడు రాసా గుమ్మడి అనే మాస్ సాంగ్ విడుదల చేయడానికి సిద్ధమైంది. దీఎ: వీ్రాతీుంప్తుతుష్త ၊ 17 జీబత్రీఎ 2026 4:18ాావీ ాష్టుతీవ: సినిమా ప్రమోషన్ లో ఒక్కోసారి టీజర్ కంటే పాటే ఎక్కువ హైప్ తీసుకొస్తుంది. ముఖ్యంగా మాస్ హీరోలకు అయితే స్పెషల్ సాంగ్ లేదా ఫుల్ ఎనర్జీ నంబర్ ప్రేక్షకుల్లో సినిమాపై అంచనాలను మరింత పెంచుతుంది. ఇప్పుడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న కొరియన్ కనకరాజు విషయంలో కూడా అదే జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే టీజర్ తో ఆసక్తి రేపిన మూవీంత్రం.. ఇప్పుడు రాసా గుమ్మడి అనే మాస్ సాంగ్ విడుదల చేయడానికి సిద్ధమైంది. వీశీజఅవంాాశ్రీంశీ =ముఁ - ఆ స్వభావం వల్లే ఈ స్టార్ హీరో ఇతరుల కంటే భిన్నమైనవాడు! జూలై 19న రిలీజ్ కానున్న ఆ పాటపై మూవీ యూనిట్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. తమన్ అందించిన ఆ సాంగ్ కంప్లీట్ మాస్ బీట్ తో ఉండబోతుందని సమాచారం. మాస్ ప్రేక్షకులను టార్గెట్ చేస్తూ రూపొందించిన ఆ పాట సినిమాలో కీలక ఆకర్షణగా నిలుస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం కొరియన్ కనకరాజుపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడానికి ప్రధాన కారణం టీజర్. రాయలసీమ నేపథ్యంలో కనిపించే కనకరాజు పాత్ర, ఆ తర్వాత వచ్చే సూపర్ నేచురల్ ట్విస్ట్, కొరియా కనెక్షన్ వంటి అంశాలు సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ రెండు భిన్నమైన షేడ్స్ లో కనిపించనున్నాడని తెలుస్తుండడం ప్రేక్షకుల్లో చర్చకు దారి తీశాయి. ఇలాంటి సమయంలో విడుదలవుతున్న రాసా గుమ్మడి పాట సినిమాకు మరింత బూస్ట్ ఇవ్వొచ్చని అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా మాస్ పాటలు సోషల్ మీడియాలో వైరల్ అయితే వాటి ఎఫెక్ట్ నేరుగా సినిమా ప్రమోషన్స్ పై కనిపిస్తుంది. ాాశ్రీంశీ =ముఁ - ఫ్రెండ్ పెళ్లికి వెళ్లిన సమంతకి ఊహించని సర్ప్రైజ్.. అసలు గెస్ చేయలేదుగా? ాాఎజవతీఅంవఎవత్ రీల్స్, షార్ట్స్ రూపంలో పాట ప్రేక్షకుల దగ్గరకు వేగంగా చేరుకునే అవకాశం ఉంటుంది. ఆ పాటలో నటి దక్షా నగార్కర్ ప్రత్యేక ఆకర్షణగా కనిపించనుంది. స్పెషల్ సాంగ్ కావడంతో డ్యాన్స్ స్టెప్స్, విజువల్స్ పై కూడా చిత్రబృందం ఎక్కువ శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. వరుణ్ తేజ్ లుక్, ఆయన డ్యాన్స్ మూవ్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని మేకర్స్ చెబుతున్నారు.



## ప్రగ్యా జైస్వాల్ అద్భుతమైన ఇండోర్ ఫోటోషూట్..

తన దట్టమైన గోధుమ రంగు జుట్టును అలా గాల్లోకి వదిలేస్తూ, హావభావాలు పలికించే కళ్ళు మరియు ఆకట్టుకునే చిరునవ్వుతో... శృంగారభరితమైన అందాన్ని, హుందాతనాన్ని మేళవించి ఆమె ఇచ్చిన పోజులు అద్భుతంగా ఉన్నాయి. ఈ అద్భుతమైన చిత్రంలో ప్రగ్యా జైస్వాల్ ఎంతో సహజమైన ఆకర్షణను, ఆత్మవిశ్వాసాన్ని ఒలకబోస్తోంది. సూర్యకాంతి పడుతున్న ఒక బెడ్‌రూమ్‌లో హొయలు పోతూ... ఆమె ఒంటికి హత్తుకునేలా ఉన్న బేజ్ కలర్ టాప్, దానికి జతగా బటన్లు విప్పేసిన వైట్ షర్ట్, డెనిమ్ షార్ట్స్ ధరించింది. ఆమె దట్టమైన గోధుమ రంగు కురులు ఎంతో సహజంగా ఆమె భుజాలపై పడుతుండగా, తన ముఖ వర్చస్సును, పలికించే కళ్లను మరియు కట్టిపడేసే చిరునవ్వును మరింత అందంగా చూపిస్తున్నాయి. ఇది ఆమెలోని సెక్సీనెస్‌ను, క్లాసీ లుక్‌ను పర్‌ఫెక్ట్‌గా మేళవించింది. పుట్టిన తేదీ ㅁ ప్రాంతం: జనవరి 12, 1991 న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ప్రగ్యా జైస్వాల్ జన్మించారు. చదువు: పూణేలోని ప్రతిష్ఠాత్మక 'సింబయాసిస్ లా స్కూల్' లో లా (న్యాయశాస్త్రం) చదివిన ఆమె, ఆ తర్వాత గ్లామర్ మరియు సినీ ప్రపంచం వైపు అడుగులు వేశారు. 2014లో విడుదలైన 'విరట్టు' అనే తమిళ చిత్రం (తెలుగులో 'దేగ'గా విడుదలైంది) ద్వారా ఆమె నటిగా పరిచయమయ్యారు. 2015లో వచ్చిన తెలుగు చారిత్రక నాటక చిత్రం 'కంచె' ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ చిత్రంలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రతిష్ఠాత్మక ఫిలింఫేర్ బెస్ట్ డెబ్యూ ఫీమేల్ (సౌత్) అవార్డు లభించింది.



## మోస్ట్ వాంటెడ్ 'ఫౌజీ'



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'ఫౌజీ' విడుదల తేదీ ఖరారైంది. ఈ సినిమాను డిసెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు గురువారం మేకర్స్ ప్రకటించారు. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ పీరియాడిక్ డ్రామాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. 1940 దశకం నాటి స్వాతంత్ర్య సంగ్రామం, రెండో ప్రపంచయుద్ధం తాలూకు సంఘటనల నేపథ్యంలో అల్లుకున్న కల్పిత కథ ఇదని సమాచారం. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ప్రభాస్ కదనరంగంలో క్షతగాత్రుడై రక్తమోడుతున్న దుస్తుల్లో కనిపిస్తున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020